# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

గురువారం 17, జూలై 2025 16 పేజీలు




## ప్లాంటేషన్ పోడులో
# ఘర్షణ

ఫోరెస్టు వర్సెస్ పోడుదారులు

బలవంతంగా గుడిసెను తొలగింపునకు ఫారెస్టు యత్నం

అడ్డుకున్న పోడుదారులు

కారేపల్లి, జూలై 16 ప్రభాతవార్త

2 లో..

# కారుకు..పంక్చర్

## బీఆర్ఎస్‌లో లుకలుకలు

రిపేరు చేయని హైకమాండ్

స్థానిక పోరుపై గులాబిశ్రేణుల్లో ఆందోళన

2 లో..



దశాబ్ద కాలం పాటు కారులో షికార్లు కొట్టారు... ఆ గుర్తుతో ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యేలుగా, ప్రజాప్రతినిధులుగా, ప్రభుత్వ విప్‌లుగా, మంత్రులుగా పనిచేసి ఆర్థికంగా రాజకీయంగా లబ్దిపొందారు. సీన్ తిరేగేస్తే ఆ "కారు ఆటోగ్యారేజీ" కి వచ్చింది. ఆకారులో తిరిగిన నేతలు దానికి ఎలాంటి రిపేరు చేయకపోవడంతో ఇంజన్ బోరుకు వచ్చింది. గేర్ బాక్స్ రిపేరుకు వచ్చింది. క్లచ్ గేట్లు పోయాయి. రీబేరింగ్‌లు పోయి, టైర్లతో పంచర్ అయిపోయింది. గేర్లు పడటం లేదు. కారు ముందుకు కదలడం లేదు.ప్రస్తుతం దానికి రిపేరులు చేయించి స్టీరింగ్‌ను పట్టుకొని నడిపే నాథుడు కరువయ్యాడు. ఇది జిల్లాలోని గులాబి నేతల తీరు.

**గత ఆసెంబ్లీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ బిఆర్ఎస్‌కు వచ్చిన ఓట్లు**

| నియోజకవర్గం | కాంగ్రెస్ | బిఆర్ఎస్ |
|---|---|---|
| ఖమ్మం | 1,36,016 | 86635 |
| పాలేరు | 127820 | 71170 |
| సత్తుపల్లి | 111245 | 91805 |
| మధిర | 108970 | 73518 |
| వైరా | 93913 | 60868 |
| కొత్తగూడెం (సిపిఐ) | 80336 | 37555 |
| అశ్వరావుపేట | 74993 | 46088 |
| ఇల్లందు | 109171 | 51862 |
| భద్రాచలం | 47746 | 53252 |
| పినపాక | 90510 | 72283 |

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

కేసీఆర్ చరిస్మాతో రెండు దఫాలుగా కారు గుర్తుపై గెలుపొంది రాజబోగాలు అనుభవించి నేడు పార్టీని పట్టించుకోకపోవడం పట్ల బీఆర్ఎస్ కార్యకర్తలు నేతలపై తిరుగుబాటు చేస్తున్నారు.ఇసుక నుంచి పై దాన్ని సైతం పిండి తీసి కింద కాంట్రాక్టుల నుంచి పెద్ద వర్క్‌ల వరకు

## తిమ్మంపేట ఎత్తిపోతలతో సాగులోకి
# 900 ఎకరాలు

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖమంత్రి పొంగులేటి

ఎత్తిపోతల పథకాన్ని లాంఛనంగా ప్రారంభించి నీటి విడుదల

ములకలపల్లి, జూలై 16 ప్రభాతవార్త

మండలంలోని పాములేరు వద్ద తిమ్మంపేట ఎత్తిపోతల పథకం ప్రారంభంతో తిమ్మంపేట, రాజీవ్నగర్, పుట్టతోగు గ్రామాలతో పాటు మరికొందరు రైతాంగానికి 900 ఎకరాలకు సాగునీరు అందనుండటంతో ఆ భూములు సాగులోకి వచ్చి సస్యశ్యామలంగా మారతాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం తిమ్మంపేట పంపుహౌస్ వద్ద ఎత్తిపోతల పథకానికి ఎమ్మెల్యే జారె

2వ పేజీలో...



## సీనియర్ అసిస్టెంటా..
# మజాకానా..!!

- మూడు నెలల్లోనే రూ.3 కోట్ల వరకు వసూలు.?
- డబ్బులు లేనిదే ఫైల్ కదలనివ్వని సీనియర్ అసిస్టెంట్
- కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం సాక్షిగా దందా
- ప్రభుత్వ స్థలాలున్నా సరే ముడుపులు ఇస్తే ఖచ్చితంగా రిజిస్ట్రేషన్

కొత్తగూడెం, ప్రభాతవార్త:

అంతా నా ఇష్టం... నేను చెప్పిందే వేదం... నేను ఫైనల్ చేశానంటే ఇక తిరుగులేదు... అది ప్రభుత్వ ల్యాండ్ అయినా, ప్రైవేట్ ల్యాండ్ అయినా, ఏజెన్సీ ఏరియా పరిధిలోకి వచ్చినా కానీ... నేనడిగినంత ఇచ్చుకుంటే చాలు ఖచ్చితంగా




వ పేజీలో...

# కారుకు పంక్చర్

**(మొదటి పేజీ తరువాయి..)**

అన్ని చేజించుకొని నియోజకవర్గాల్లో తమకు ఖర్చులకు సైతం అనాపైసా రాకుండా చేసి ఒక వైపు ప్రజల్లో తిరుగుబాటు మరోవైపు కార్యకర్తల్లో నైరాశ్యాన్ని నింపి విపక్ష కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా చేసే నేతలు పార్టీలు పార్టీని గాలికి వదిలేయడం పట్ల బీఆర్ఎస్ కార్యకర్తల్లో నైరాశ్యం నెలకొంది. ఎన్నికల ముందు గెలిచిన ఓడిన మేమెంటే ఉంటామని కార్యకర్తల కష్టాల్లో పాలు పంచుకుంటామని చెప్పిన నేతలు నేడు నియోజకవర్గాల్లో మొఖం చాటేస్తున్నారు. కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ రాష్ట్ర కమిటి ఇచ్చిన ఏ నిరసన కార్యక్రమంలోను కార్యకర్తల్లో ఉత్సాహంగా పాల్గొంటున్న నాయకులు మొక్కుబడిగా పాల్గొంటున్నారని క్రింది స్థాయి కార్యకర్తలు వాపోతున్నారు.

స్థానిక ఎన్నికల వాతావరణం గ్రామాల్లో కనిపిస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికలకు సిద్దం కావాలని కాంగ్రెస్ పిలుపునివ్వడమే కాకుండా మంత్రులు ఎమ్మెల్యేలు కార్యక్రమాల్లో జోరు పెంచారు. బీఆర్ఎస్ నేతలు మాత్రం కనిపించడం లేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఖమ్మం జిల్లాలో 571 గ్రామ పంచాయితిలు, 5214 వార్డులు, భద్రాద్రి కొత్తగూడెంజిల్లాలో 471 గ్రామ పంచాయితిలు, 4128 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. అలాగే ఖమ్మం జిల్లాలో 283 ఎంపిటిసిలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 233, అలాగే ఉమ్మడి జిల్లాలో 42 జెడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. బిసిలకు 42శాతం రిజర్వేషన్ ఇచ్చామనే పేరుతో కాంగ్రెస్ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టింది. స్థానిక నాయకత్వం సైతం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. కానీ బీఆర్ఎస్ నేతలు ఇంత వరకు స్థానిక సంస్థల సంగ్రామం గురించి పట్టించుకోవడం లేదు. దీంతో ఎన్నికల నోటిఫికేషన్ రాగానే బరిలోకి దిగడం కష్టమని గత ఆసెంబ్లీ ఎన్నికల్లో ఇలాగే వ్యవహరించడం వల్ల పార్టీ అన్ని స్థానాల్లో ఓడిపోయిందని కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. బీఆర్ఎస్ పదేండ్ల కాలంలో ప్రజలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించలేకపోవడం వల్లే ఓటమి చెందాల్సి వచ్చిందనిల వాపోతున్నారు. అలాగే గ్రామాల్లో ఎన్నికల వాతావరణం మొదలవడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్‌శ్రేణుల మధ్య అక్కడక్కడ ఉద్రుత వాతావరణం నెలకొంది. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుకు వెళితే తమను పట్టించుకునే నాధుడే కరవయ్యారని అధికార పార్టీ వాళ్లకు అన్ని చెల్లుబాటు అవుతున్నాయని బీఆర్ఎస్ నేతలు ఆవేదన చెందుతున్నారు. ప్రధానంగా ముఖ్యనేతలు అప్పుడప్పుడు చుట్టపు చూపుగా వచ్చి నియోజకవర్గాల్లో పార్టీ గురించి ప్రజల గురించి పట్టించుకోవడం లే దని గులాబి శ్రేణులు ఆందోళన చెందుతున్నారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో వైఫల్యం చెందిన తరిమిలా గ్రామాల్లో విస్తృతంగా నాయకులు పర్యటించి ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను బీఆర్ఎస్ వైపు మళ్లించుకుని గులాబి పార్టీ గెలిచే విధంగా చేయాలని కార్యకర్తలు నేతలను కోరుకుంటున్నారు.

**అధికారం కోల్పోయిన గ్రూపులు మానలే...?**

బీఆర్ఎస్ అధికారం కోల్పోయినప్పటికి జిల్లాలోనే ముఖ్య నేతల మధ్య సక్యత లేదు. ఎవరికి వారే యమునా తీరులా వ్యవహరిస్తూ గ్రూపు రాజకీయాలను పెంచిపోషిస్తున్నారని కార్యకర్తలు వాపోతున్నారు. కెసిఆర్ వద్ద ఐక్యతగా ఉన్నామని తల ఊపి తదనంతరం బయటకు వచ్చాక తలోదారిలో పయనిస్తున్నారని ఇది పార్టీకి నష్ట దాయకమని కార్యకర్తలు పేర్కొంటున్నారు. గత ఆసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని ఎదుర్కొన్నప్పటికి బిఆర్ఎస్ ముఖ్య నేతలకు ఏమాత్రంనానుడి మెలగడం లేదని కార్యకర్తలు తీవ్రస్థాయిలో ద్వజమెత్తుతున్నారు.

భద్రాచలం మినహా ప్రతి నియోజకవర్గంలోను కాంగ్రెస్‌దే అధిపత్యం కొనసాగింది. కొత్తగూడెంలో కాంగ్రెస్ మిత్రపక్షంగా వ్యవహరించిన సిపిఐ గెలుపొందింది. భద్రాచలంలో బీఆర్ఎస్ గెలుపొందినప్పటికి ఆ తర్వాత నేపధ్యంలో ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరిపోయారు. ప్రస్తుతం భద్రాచలం నియోజకవర్గానికి ఇంచార్జి నాయకులే బీఆర్ఎస్‌కు లేరు. ఇప్పటికైనా పార్టీ హైకమాండ్ జోక్యం చేసుకొని నేతల మధ్య ఉన్న గ్రూపులను నివారించి పార్టీని ముందుకు నడపకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇబ్బంది తప్పదని పార్టీ సీనియర్లు పేర్కొంటున్నారు.

# తిమ్మంపేట ఎత్తిపోతలతో 900 ఎకరాలు సాగులోకి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆదినారాయణతో కలిసి పూజలు నిర్వహించి స్విచ్చాన్ చేసి సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గోదావరి పరివాహం ప్రాంతంలో ఉన్న ఈ లిఫ్ట్ మండలంలోని రైతులు ఆధారపడి ఉన్నారని, రైతులు పంటల సాగులో ముందుండాలనే ఆలోచనతో ఈ ఎత్తిపోతల పథకాన్ని రూ.9కోట్లు వెచ్చించి నిర్మించడం జరిగిందని, ఈ లిఫ్ట్ ద్వారా మండలంలోని వందలాది మంది రైతులు వందల ఎకరాల్లో పంటలు సాగుచేసుకోవచ్చ న్నారు. రైతులు ఆనందంగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యమని, అన్నదాత బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని గుర్తుచేశారు. లిఫ్ట్ నీటి విడుదలతో ఖరీఫ్ సాగు ఆశాజనకంగా ఉంటుందని, సాగునీటికి రైతులకు ఎలాంటి డోకా ఉండదన్నారు. తిమ్మంపేట లిఫ్ట్ ప్రారంభంతో ఈ ప్రాంత రైతుల చిరకాల కోరిక నెరవేరిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐడీసీ చైర్మన్ మువ్వా విజయ్బాబు, ఐటీడీఏ పీవో రాహుల్, జిల్లా నాయకులు జూపల్లి రమేష్, నాగసీతారాములు, మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ రావు, బత్తుల అంజి, కారం సుధీర్, గాడి తిరుపతి రెడ్డి, అనుమల సత్యనారాయణ, బాల అప్పారావు, నీటిపారుదల శాఖ ఈఈ సురేష్, డిఈ మోతిలాల్, ఏఈ ఘపుర్ తహశీల్దార్ గన్యా, ఏవో అరుణ్ బాబు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# సీనియర్ అసిస్టెంటా.. మజాకానా..!!

**(మొదటి పేజీ తరువాయి..)**

రిజిస్ట్రేషన్ చేసేస్తా... నాకు డబ్బులే ముఖ్యం... డబ్బులివ్వండి... రిజిస్ట్రేషన్ చేయించుకోండి... అంటూ కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కొత్త దందాకు తెరలేపారు మన సీనియర్ అసిస్టెంట్... అసలు ఒక్క నిమిషం కూడా వేస్ట్ చేయకుండా అక్రమంగా ఎంత సొమ్ము వస్తే అంత లాభం అన్నట్లుగా డ్యూటీ సమయంలోనే కాకుండా పని ముగించుకున్న తర్వాత కూడా ఎంతో శ్రద్ధగా అక్రమాలకు పాల్పడుతూ వేలు కాదు... లక్షలు కాదు... ఏకంగా కోట్లకే పడగెత్తాడు. ఎవరైనా సరే కోటీశ్వరులు కావాలంటే ఇతగాడి వద్ద శిష్యరికం చేస్తే చాలు అన్నట్లుగా తన అక్రమ సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటున్నాడు. ఎంత ఘనుడు కాకపోతే బదిలీపై వచ్చిన మూడు నెలల్లోనే ఏకంగా మూడు కోట్ల వరకు సంపాదించుకుంటాడు... మీరే ఆలోచించండి... ఎంత కాదనుకున్నా 24 గంటల వ్యవధిలో లక్ష నుంచి సుమారు రూ.5 లక్షల వరకు వెనకేసుకుంటున్నట్లు తెలుస్తోంది. కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రోజూ జరిగే తంతు ఇదే. తాను నేరుగా తీసుకుంటే దొరికిపోతానేమో అనుకొని మనోడు తన చేతికింద ఓ పది మంది యువకులతో ఈ దందా కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. సదరు యువకులు అక్కడికి వచ్చే వారి సమస్యలు తెలుసుకొని ఎంత ముడుపు చెల్లిస్తే పని జరుగుతుందో వారే చెప్పి ఈ అక్రమ దందాకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని పలువురు చెప్పుకుంటున్నారు...

**- మూడు నెలల్లోనే రూ.3 కోట్ల వరకు వసూలు...?**

కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒక్కో డాక్యుమెంట్‌కు రూ.30 వేలు తీసుకొని రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ఇటీవల తాజాగా ఇది జరిగింది. కొన్ని సర్వే నంబర్లలో అసలు ఎలాంటి రిజిస్ట్రేషన్ చేయకూడదని ఆంక్షలు ఉన్నా కానీ వాటన్నింటిని కాదని మనోడు ఏకంగా వేలకు వేలు డబ్బులు తీసుకొని దర్జాగా చేసేస్తున్నాడు. తాత పేరు మీద ఉన్న ప్రాపర్టీని మనువడి పేరుమీదకు మార్చడంలో లక్షలు చేతులు మారినట్లు తెలుస్తోంది. నవభారత్ కేఎస్ఎం ఏరియాలో ఓ ల్యాండ్ విషయంలో రూ.3 లక్షలు తీసుకున్నాడు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ లేకుండా రూ.3 లక్షలు తీసుకొని రిజిస్ట్రేషన్ చేశాడు. ప్లాట్‌కు రూ.50 వేల చొప్పున కేఎస్ఎం పెట్రోల్ బంక్ ముందు ప్రభుత్వ స్థలంలో అనుమతులకు రిజిస్ట్రేషన్ చేశాడు. అది ప్రభుత్వ భూమి అని తెలిసినా కానీ ఆ డబ్బులు ఇవ్వగానే గప్‌చుప్‌గా రిజిస్ట్రేషన్ చేసేస్తున్నాడు. అదే విధంగా ఏజెన్సీలో పార్టేషన్‌కు రూ.20 నుంచి రూ.30 వేల వరకు వసూలు చేస్తున్నాడు. వచ్చిన మూడు నెలల్లోనే రూ.3 కోట్లు ఆదాయం వెనకేసుకున్నాడు. ఇంటి పన్నుల మీదనే రూ.15 వేలు తీసుకుంటున్నాడు. ఇలా ఒకటి కాదు రెండు కాదు... ప్రతీ రోజు జరిగే వసూళ్లను నమోదు చేసుకుంటే ఒక గ్రంథమే తయారు చేయవచ్చని పలువురు చెప్పుకుంటున్నారు.

**- బూర్గంపాడులో మనోడి లీలలు వర్ణణాతీతం...**

జిల్లాలోని బూర్గంపాడులో పనిచేసే సమయంలో ఏమేం చేసేశావో తెలుసు. అమెరికాలో ఉన్న వారికి కూడా రూ.50 వేలు తీసుకొని మ్యారేజ్ సర్టిఫికెట్ ఇచ్చాడు. సదరు సీనియర్ అసిస్టెంట్‌కు సంబంధించిన మొత్తం బయోడేటాలు ఉన్నాయి. అక్కడ గవర్నమెంట్ ల్యాండ్ 5 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసింది కూడా తెలుసు. ఇన్ని అక్రమాలకు పాల్పడుతున్న వాడిని తీసుకొచ్చి కొత్తగూడెంలో ఎవరూ లేరని పెట్టారు. ఇక మనోడు ఊరుకోడుగా... అందిన కాడికి దోచుకునేందుకు ఉబలాటపడుతున్నాడు. అసలు తాను అక్రమంగా సంపాదించడానికి 24 గంటల సమయం సరిపోవడం లేదని బాధపడుతున్నాడేమో అని తన వసూళ్ల పరంపరను పరిశీలిస్తే అవగతమవుతోంది. ఇక్కడ ఎవరూ లేకపోవడంతో పెట్టాడు. కొత్తగూడెంకు వచ్చిన తర్వాత రూ.3 నుంచి రూ.4 కోట్ల వరకు సంపాదించుకున్నావు. బూర్గంపాడులో టేకులచెరువులో ఒక్కో ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేసేందుకు రూ.1.50 లక్షల వరకు వసూలు చేశాడు. పోరగాళ్లను పెట్టుకొని ఇలా చేస్తున్నాడు. సదరు అధికారి లీలలు చూస్తుంటే అన్ని ఇన్ని కావు. సదరు అధికారిపై పూర్తి విచారణ జరిపించి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. రోజుకో కోణంలో సదరు అధికారి గురించి నమ్మలేని నిజాలను వార్తా పత్రిక బయటపెట్టనుంది.



# ప్లాంటేషన్ పోడులో ఘర్షణ

**(మొదటి పేజీ తరువాయి..)**

సింగరేణి మండలం మాణిక్యారరాఎర్రబోడు ఊటవాగు సమీపంలోని ప్లాంటేషన్ పోడు లో పోడుదారులు, ఫారెస్టు అధికారుల మధ్య బుధవారం ఘర్షణ జరిగింది. పోడులో పోడుదారులు వేసుకున్న గుడిసెలను తొలగించే క్రమం ఇరువర్గాల మధ్య తోపులాట, నెట్టుకోవటం చోటుచేసుకుంది. మహిళలను చూడకుండా ఫారెస్టు అధికారులు మహిళ పోడుదారులపై దాడికి దిగారు. అదే స్థాయిలో పోడుదారులు ప్రతిఘటించారు. ఐదేండ్లుగా ప్లాంటేషన్ పోడు సమస్య ఫారెస్టు అధికారుల నాన్చుదోరణితో జఠిలం అయింది. ప్రత్యామ్నాయ పోడు చూపుతామని 2020లో ప్లాంటేషన్ కోసం 50 హెక్టార్ల పోడును 60 మంది పోడుదారుల నుండి సేకరించారు. పోడు నిర్వాసితులకు ప్రత్యామ్నాయం చూపకుండా దాటవేత ద్రోరణి అవలంభిస్తుండటంతో మూడేండ్లుగా ప్లాంటేషన్ పోడులో ఉద్రిక్తత పరిస్థితిలు నెలకొంటున్నాయి. ఈ ఏడాది సైతం పోడుదారులు పోడులో విత్తనాలు వేసి అక్కడే గుడెసెలు వేసుకోని ఉంటున్నారు. దీనిపై ఎఫ్‌డీవో సైతం ఆప్రాంతాన్ని సందర్శించి ఐదు రోజులలో దానిపై నిర్ణయం తీసుకుంటాని తెల్పారు. అయినా ఎటువంటి చర్యలు లేక పోవటంతో పోడుదారులు ప్లాంటేషన్ పోడు సాగుకు ఉపక్రమించారు. చర్చలకు పిలిచి గుడిసె పీకేయత్నం పోడుదారులను, ప్రజాసంఘాల నాయకులను ఎఫ్‌డీవో వస్తున్నారు. చర్చలకు రావాలని రేంజ్ కార్యాలయం నుండి పిలిచారు. చర్చలకు ప్రజాసంఘాల నాయక్కులెన కే.నరేంద్ర, వజ్జా రామారావు, అజ్మీర శోభన్‌నాయక్ లు పోడు వద్దకు వచ్చారు. పోడుదారులతో చర్చలు చేయకుండానే ఎఫ్ఆర్వో , ఎఫ్ఎస్వో లు చక్రవర్తి, వీరభద్రం ఆధ్వర్యంలో ఫారెస్టు అధికారులు ప్లాంటేషన్‌కు చేరుకోని అక్కడి ఉన్న గుడిసెను తీసివేయాలని డిమాండ్ చేయటంతో పాటు దానిని పీకటంతోపాటు అరక వస్తువులను ధ్వంసంకు ప్రయత్నించటంతో మహిళా పోడుదారులు అడ్డుకున్నారు. దీంతో వారి మధ్య మాటామాట పెరిగింది. కరపటి అరుణ, మల్లమ్మ అనే మహిళలను ఫారెస్టు అధికారులు నెట్టివేయటంతో ఘర్షణ జరిగింది. మహిళలని చూడకుండా మగ ఫారెస్టు అధికారులు దౌర్జన్యం చేశారు. అదే స్థాయిలో పోడుదారులు ఎదురించి నిలిచారు. ప్రజాసంఘాల నాయకులు కే.నరేంద్ర, వజ్జా రామారావు, అజ్మీర శోభన్ లు ఘర్షణను నివారించే ప్రయత్నం చేసినా ఫారెస్టు అధికారులు మొండిగా వ్యవహరించి మహిళలపై దౌర్జంకు దిగారు. పోడులో ఘర్షణ విషయం తెలుసుకున్న కారేపల్లి ఎస్సై బీ.గోపి సంఘట స్థలానికి చేరుకున్నారు. ఇరువర్గాలను సముదాయించారు. విషయాన్ని ఫారెస్టు డివిజన్ అధికారి దృష్టికి తీసుకెళ్ళారు. సమస్య పరిష్కారంకు రెండు రోజుల గడువు కోరారు. అప్పటి వరకు ఇరు వర్గాలు ఆ ప్రాంతంలో ఎలాంటి పనులు చేపట్టవద్దని ఎస్సై గోపి సూచించారు. దీంతో ఇరువర్గాలు అక్కడి నుండి వెళ్ళిపోయారు. దీనిపై ఇరువర్గాలు కారేపల్లి పోలీసులకు పిర్యాదులు చేసుకున్నారు.

# పెన్సింగ్ రాళ్ళు ధ్వంసం

**నిందితులపై కేసు**

**చింతకాని ప్రభాతవార్త**

దళితుల భూమికి సంబంధించి ఫెన్సింగ్ రాళ్ళను ద్వంసం చేసిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదైనట్టు ఎస్ఐ షేక్ నాగుల్‌మీరా తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలో నేరడ గ్రామానికి చెందిన పెరిక వెంకటేశ్వర్లు, తండ్రి మదర్, పెరిక.చిన్న గోవిందరావు తండ్రి ముత్తయ్య, పెరిక వెంకటి తండ్రి నాగయ్య, పెరిక. వెంకయ్య తండ్రి మదర్. అనే దళితులకు సంబంధించిన 4 ఎకరాల మెట్ట వ్యవసాయ భూమిలో కి అదే గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి పెన్సింగ్ రాళ్ళను ద్వంసం చేయడం జరిగింది. బాధితుల ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తులపై సెక్షన్(ఎస్): 329(3), 324(4), రెండ్‌విడ్త్/3(5)బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ తెలిపారు.

# " వార్త ఎఫెక్ట్ "

## - విష జ్వరాలతో మంచం పట్టిన కాకరవాయి గ్రామస్తులు, కదిలిన వైద్య బృందం.!

తిరుమలాయపాలెం, జూలై 16(ప్రభాతవార్త):



విష జ్వరాలతో కాకరవాయి గ్రామంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులుఖీ అనే శీర్షిక కథనం "వార్త" తెలుగు దిన పత్రికలో మంగళవారం ప్రచురించగా.. వైద్య అధికారులతో పాటు గ్రామపంచాయతీ అధికారులు స్పందించారు. గత కొన్ని రోజులుగా కాకరవాయి గ్రామంలో విష జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, ప్రభుత్వ వైద్య అధికారుల నిర్లక్ష్యంతో ఇప్పటికే ఆ గ్రామంలో భూక్య. పద్మ అనే మహిళ డెంగ్యూతో మృతిచెందగా, మరికొందరు పేద ప్రజలు విష జ్వరాల బారినపడి ఆర్.ఎం.పీలతో వైద్యం పొందుతూ, మరికొందరు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి లక్షలకు బిల్లులు కట్టలేక ఇంటికి పరిమితం అవుతున్నారనే సమాచారసమాచారంతో "వార్త" తెలుగు దినపత్రిక ద్వారా ఈ విషయాలను వెలుగులోకి తేవడంతో వైద్య అధికారులు స్పందించి బుధవారం గ్రామంలో భూక్య.పద్మ ఇంటి ఆవరణంలో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఆరోగ్య శిబిరం, సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.వసుంధర నేతృత్వంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరాన్ని ఖమ్మం జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వెంకట్ రమణ పరిశీలించినట్లు తెలిపారు. వైద్య శిబిరంలో గ్రామస్తులకు ఉచిత వైద్య



సలహాలు, రక్త పరీక్షలు, జ్వర పరీక్షలు, మందుల పంపిణీ వంటి సేవలు అందించినట్లు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ సందర్భంగా జ్వరాల సర్వే, డ్రై డే చర్యలు, డెంగ్యూ నివారణ చర్యలు, సికిల్ సెల్ స్క్రీనింగ్, ఆరోగ్య డేటా ఆన్‌లైన్ అప్డేషన్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించాలని,వర్షాకాలంలో వైరల్ జ్వరాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరం అని ఆయన సూచించారు. అలాగే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.వసుంధర మాట్లాడుతూ, డెంగ్యూ కేసులు వర్షాకాలంలో పెరిగే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండనీయకుండా చూడాలని, వాటర్ ట్యాంకులు, కూలర్లు, డబ్బాలు శుభ్రంగా ఉంచాలని సూచించారు. దోమల నివారణకు మశరీలు, కాయిల్లు వాడాలని, జ్వరం వచ్చిన వెంటనే వైద్య సాయం తీసుకోవాలని వారి పేర్కొన్నారు. అనంతరం బీరోలు గ్రామంలో ఉండబడిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ను జిల్లా వైద్య అధికారి పరిశీలించినట్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యురాలు డాక్టర్ నిరీష, పంచాయతీ కార్యదర్శి అంజి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



విషజ్వరాలతో కాకరవాయి గ్రామంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు

# కొత్తగూడెం, ఇల్లెందు ఏరియాలకు సంయుక్తంగా రక్షణ త్రైపాక్షిక సమీక్షా సమావేశం

కొత్తగూడెం, జూలై 16 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ఆర్సీవోఏ క్లబ్‌లో కొత్తగూడెం, ఇల్లందు ఏరియాలకు సంయుక్తంగా 19వ, 17వ రక్షణ త్రైపాక్షిక సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంనకు సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్, ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించటం జరిగింది.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, గని ప్రమాదాలలో మరణించిన వారికి మౌనం పాటించారు. రక్షణ గురించి ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం కొత్తగూడెం ఏరియా సేఫ్టీ అధికారి ఎం. వెంకటేశ్వర రావు గత 18వ రక్షణ సమావేశ మినిట్స్‌పై ఏరియాలో రక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి, ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, 12వ నేషనల్ సేఫ్టీ కాన్ఫరెన్స్ మినిట్స్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగినది. రక్షణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని జీరో హాం ( ప్రమాద రహిత) తో పనిచేయాలని తెలియజేశారు.

అనంతరం ఇల్లందు ఏరియా సేఫ్టీ అధికారి ఎం.డి జాకీర్ హుస్సేన్ గత 16వ రక్షణ సమావేశ మినిట్స్‌పై, ఏరియాలో రక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి, ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగినది. అనంతరం యూనియన్ ప్రతినిధులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ లు, అన్ని గనుల మేనేజర్లు, రక్షణ అధికారులు రక్షణ పై చర్చించారు.అనంతరం డీడీఎంఎస్ అధికారులు, డీజీఎంఎస్‌లు మాట్లాడుతూ... గనుల్లో తీసుకుంటున్న రక్షణ చర్యలపై చర్చించి, గనుల్లో ప్రమాదాల నియంత్రణకు సింగరేణి యాజమాన్యం తగిన చర్యలు చేపట్టాలని తెలియజేశారు అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా చేసినందుకు కొత్తగూడెం మరియు ఇల్లందు ఏరియా వారిని అభినందించారు, ఇదే స్ఫూర్తితో రానున్న ఆర్థిక సంవత్సరంలో కూడా రక్షణను ఇంకా మెరుగుపరచుకొని రక్షణతో కూడిన ఉత్పత్తి చేయాలని తగు సూచనలు, సలహాలు ఇవ్వటం జరిగింది. కొత్తగూడెం ఇల్లందు ఏరియాలలోని అన్ని యూనియన్ ప్రతినిధులు, అన్ని గనుల ఏజెంట్లు మరియు ప్రాజెక్టు ఆఫీసర్స్, శాఖధిపతులు, మేనేజర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, గ్రూపు ఇంజనీర్స్, రక్షణ అధికారులు, పిట్ ఇంజనీర్స్, ఏరియా ఎలక్ట్రికల్ సేఫ్టీ అధికారులు వర్క్ మైన్ ఇన్స్పెక్టర్స్, అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ప్రతినిధులు, యూనియన్ నాయకులు గనుల యొక్క పనితీరు మరియు రక్షణపై తీసుకుంటున్న జాగ్రత్తలపై వివరించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కే.వెంకటేశ్వర్లుతో పాటు ఉమేష్ మధుకర్ రావు సవార్కర్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, (మైనింగ్) , ఎస్. ఆనంద్ వెల్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (ఎలక్ట్రికల్) హైదరాబాద్, చింతల శ్రీనివాస్ జీఎం (సేఫ్టీ), పి. సనత్ కుమార్ డీడీఎంఎస్ (మైనింగ్), కమలేష్ కుమార్ వర్మ డీడీఎంఎస్ (మైనింగ్), దిలీప్ కుమార్ డీడీఎంఎస్ (మెకానికల్), ఎస్.కె. నాగుల మీరా డీడీఎంఎస్ (ఈఎల్ఈ), అంకిత్ సింగ్ డీడీఎంఎస్ ( మెకానికల్), ఎం. షాలేం రాజు, జీఎం కొత్తగూడెం ఏరియా, వి. కృష్ణయ్య, జీఎం ఇల్లందు ఏరియా, ఏరియా రక్షణాధికారి ఏం. వెంకటేశ్వరరావు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే. గట్టయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఇల్లందు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎండి. నజీర్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ జే. వెంకటేశ్వర్లు, కార్పొరేట్ నుండి ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ వి. వెంకటేశ్వర రావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ పీతాంబర్ రావు, ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ కొత్తగూడెం ఏరియా ఎం.వి నరసింహారావు, కార్పొరేట్ ఎస్.వెంకటాచారి, ఇల్లందు ఏరియా ఏజి. శివప్రసాద్, జీఎం (సేఫ్టీ) కొత్తగూడెం రీజియన్ కే.జి.తివారి, జీఎం (ఈ ఎం) సెంట్రల్ వర్క్ షాప్ ఎన్. దామోదర రావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్, ఎస్ ఓ టు జీఎం జీవీ కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకే ఓసి ఎం. శ్రీ రమేష్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జేవీఆర్ ఓసి ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, డిజిఎం ( పర్సనల్) జి.వెంకట మోహన్ రావు, అన్ని గనుల వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ కాంట్రాక్ట్ రిప్రజెంటేటివ్స్, అన్ని యూనియన్ ప్రతినిధులు, అన్ని గనుల ఏజెంట్లు మరియు ప్రాజెక్టు ఆఫీసర్స్, శాఖధిపతులు, మేనేజర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, గ్రూపు ఇంజనీర్స్, రక్షణ అధికారులు, పిట్ ఇంజనీర్స్, ఏరియా స్ట్రక్చర్ కమిటీ సభ్యులు, అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ప్రతినిధులు, యూనియన్ నాయకులు , ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



ఉరి వేసుకుని సున్నం మంగతాయారు(36) అనే వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన భద్రాచలం పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో వెలుగుచూసింది. మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదులో ఈ విధంగా పేర్కొని ఉంది. మంగతాయారు సిద్దిపేట జిల్లాలోని నంగనూరులో సీహెచ్‌సీ స్టాఫ్ నర్సులో పనిచేస్తుందని, ఈమె భర్త చంద్రయ్య పుత్తూరులోని నారాయణపురంలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడని, ఉద్యోగ రీత్యా సిద్దిపేటలో ఉంటూ అప్పుడప్పుడు భర్త, పిల్లలను చూడడానికి వస్తూ ఉండే క్రమంలో పిల్లలు, భర్త దూరం అవుతున్నారనే మనస్థాపంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో 14వ తేదీన తన ఇంట్లో ఫ్యాన్‌కు చున్నితో ఉరి బిగించుకుని మృతిచెందిందని పేర్కొని ఉంది. ఈ మేరకు పట్టణ ఎస్సై రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 31.93 కేజీల గంజాయి పట్టివేత

### - వివరాలు వెల్లడించిన ఎస్సై రమణారెడ్డి

లక్ష్మీదేవిపల్లి, జూలై 16 - ప్రభాతవార్త:




విశ్వసనీయ సమాచారం మేరకు లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి తన సిబ్బందితో కలిసి లోతువాగు అటవీ ప్రాంతం వద్ద వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో మహబూబాబాద్ రంగసాయిపేటకు చెందిన బండి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి టీఎస్ 04 యూఈ 4225 ఆటోలో సీలేరు నుంచి గంజాయి తీసుకొని వస్తున్నాడు. అతనిని లోతువాగు వద్ద పట్టుకోవడం జరిగిందని ఎస్సై తెలిపారు. అతని వద్ద నుంచి 31.93 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ గంజాయి విలువ సుమారు రూ.15 లక్షల వరకు ఉంటుంది. మండలంలో ఎవరైనాసరే నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాలు కలిగి ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## నేడు పాత కుప్పెనకుంట్ల గ్రామ పంచాయితీ కార్యాలయం ప్రారంభం

పెనుబల్లి, జూలై 16, ప్రభాతవార్త :

నేడు ఉదయం 9 గంటలకు రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లచే మండల పరిధిలోని పాత కుప్పెనకుంట్ల గ్రామ పంచాయితీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఒక ప్రకటనలో తెలిపారు. కావున గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# విద్యా శాఖ మంత్రిని వెంటనే కేటాయించాలి

**-విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లు ఇవ్వాలి**
**-ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాల కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ఎస్‌ఎఫ్‌ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. ప్రభుత్వ విద్యా సంస్థల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో



విద్యా వ్యవస్థపై ఎప్పటికప్పుడు రీవ్యు చేసేందుకు రాష్ట్రంలో ముఖ్యమైన శాఖకు నేటికీ విద్యా శాఖ మంత్రిని కేటాయించపోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు విద్యా రంగంపై సమీక్షించేందుకు విద్యా శాఖకు మంత్రిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అతి ముఖ్యమైన శాఖలో విద్యా శాఖ ఒకటి అని, అటువంటి విద్యా శాఖకు మంత్రి లేకపోవడంతో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ గాడి తప్పుతుందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యా శాఖ మంత్రిని కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దూర ప్రాంతాల నుండి బస్సులో వచ్చే విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు అందించాలని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టిచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, విద్యారంగం లో నెలకొన్న విద్యా రంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో జిల్లా స్థాయి అధికారుల ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంజిత్, సంతోష్, సతీష్, ప్రభాస్, ఉమా, పద్మావతి, శ్రీలక్ష్మి, జస్మిక, జ్ఞాతిక, సుధారాణి, సానియా తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం ఆపాలి

**-ఆదివాసీ గిరిజనుల నిరసనగా రాస్తారోకో, భారీగా నిలిచిన వాహనాలు**

చర్ల, ప్రభాతవార్త : చర్ల మండలం మామిడిగూడెం ఆదివాసీ గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూముల్లో ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా ట్రాక్టర్లతో పత్తి మొక్కలు పీకివేయడాన్ని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం నరేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బందెల చంటి లు తీవ్రంగా ఖండించారు. ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం ఆపాలని డిమాండ్ చేశారు. బుధవారం మామిడి గూడెం ఆదివాసీ గిరిజనులు సాగు



చేస్తున్న పోడు భూముల్లోకి ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా వెళ్లి ట్రాక్టర్లతో పత్తి మొక్కలు పీకివేయడంతో ఆదివాసీలు తీవ్ర ఆందోళనకు గురయ్యారని, దీంతో వారు నిరసన వ్యక్తం చేస్తూ భద్రాచలం రహదారిపై బైఠాయించారు. ఆదివాసీల ఆందోళనకు తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మద్దతు తెలిపి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మామిడిగూడెం గ్రామంలో ఆదివాసీలు 120ఎకరాల పోడు భూముల్లో అనేక సంవత్స రాలుగా సాగు చేస్తున్నారన్నారని, వారికి హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారులతో దాడులు చేయిస్తుందని విమర్శించారు. ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన ఎంఎల్‌ఏ ఇప్పుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మామిడిగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.

# ధ్యానం చేయడం వలన మానసిక ఒత్తిడి, అలజడి దూరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండల కేంద్రంలోని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ (ఎన్‌ఎస్‌ఎస్) మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హార్ట్‌ఫుల్నెస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ సీ.హెచ్.కృష్ణవేణి అధ్యక్షతన హార్ట్‌ఫుల్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. హార్ట్‌ఫుల్‌నెస్ నోడల్ కో.ఆర్డినేటర్ ఏ.సీతామహాలక్ష్మి అధ్యాపకులు మాట్లాడుతూ, ధ్యానం చేయడం వల్ల మానసిక, ఒత్తిడిని అలజడిని దూరం చేయవచ్చునని, మరియు మానసిక వైఖరిలో దీర్ఘకాలిక మార్పు వస్తుందని ప్రతి విద్యార్థి ప్రతి రోజు ఒక గంట ధ్యానం చేయవలెనని తెలిపారు. ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చునని, హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యానప్రక్రియ హృదయానికి కేంద్రంగా చేసుకొని చేసే జ్ఞాన ప్రక్రియ ఎప్పుడైతే



మనం హృదయానికి కనెక్ట్ అవ్వగలుగుతమో తాము అప్పుడు ఇన్స్పైర్ మనకు కలుగుతుందని, అలాగే హృదయం పైన ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత, ఆరోగ్యం కుదుటపడుతుందని, జ్ఞానశక్తి పెరుగుతుందని, పరీక్షల సమయంలో ఒత్తిడిని జయించవచ్చునని తెలిపారు. అనంతరం ఏ.మోహన్ మాట్లాడుతూ ... ప్రతి విద్యార్థి ప్రతిరోజు ధ్యానం చేయడం ద్వారా, మన నడవడికలోనూ, ఆలోచనలోనూ, మార్పులు రావడం ద్వారా జీవితాన్ని ఆనందంగా సంతోషంగా ప్రశాంతతో జీవించగలుగుతామని తెలిపారు. మనం ధ్యానం చేయడం, నిత్య నూతనంగా చైతన్యంగా ఉంటూ మనం చేసే పనుల్లో మరింత నాణ్యతను పెంచుకోగలుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమం గురించి ప్రిన్సిపాల్ సీ.హెచ్.కృష్ణవేణి మాట్లాడుతూ, ఇంటర్ బోర్డ్ సెక్రటరీ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా మంచిది అని విద్యార్థులు, అధ్యాపకులు రోజు ధ్యానం చేయడం వలన మానసిక ఆరోగ్యం మరియు మనస్సు ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, అద్యాపకేతర బృందం, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మల్లెల శ్రీనివాస్ రావు, హార్ట్‌ఫుల్‌నెస్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెగా ఆధార్ క్యాంపులకు విశేష స్పందన

**-ఆర్డీవో దామోదర్‌రావు**

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం ఆర్డీవో కార్యాలయం లో నిర్వహించిన మూడు రోజుల మెగా ఆధార్ క్యాంపులు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు అన్నారు. బుధవారం భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు మూడు రోజులపాటు జరిగిన ఈ మెగా క్యాంపు ద్వారా 768 మంది పౌరులు తమ ఆధార్ సంబంధిత సమస్యలను పరిష్కరించు కున్నారని అన్నారు. మూడు రోజులు పాటు నిర్వహించిన ఈ మెగా ఆధార్ క్యాంపు ద్వారా కొత్త నమోదులు 149 మంది ప్రజలు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, అందులో వయోవృద్ధులు, వికలాంగులు ట్రాన్స్జెండర్, బయోమెట్రిక్, ఇతర అప్డేట్లు జనన తేదీ సవరణలు (డీవోబీ లిమిట్ కేసెస్) ఆధార్ రద్దు కేసులు, సాధారణ ఎంక్వయిరీలు,



మరియు మొత్తం 619 సమస్యలను పరిష్కరించడం జరిగిందని ఆర్డిఓ తెలిపారు. మూడు రోజులపాటు నిర్వహించిన ఈ మెగా ఆధార్ క్యాంపుకు 983 మంది ప్రజలు వచ్చారని ఆయన తెలిపారు. చాలా రోజులుగా పరిష్కారానికి నోచుకోని ఎన్నో ఆధార్ సమస్యలను ఈ ఆధార్ కేంద్రం ద్వారా పరిష్కరించబడ్డాయని అన్నారు. ఈ కార్యాక్రమం ద్వారా ప్రజలకు నేరుగా సేవలు అందించడం ద్వారా వారి సమస్యలు తక్షణమే పరిష్కరమయ్యాయని అన్నారు. ఇంకా ఆధార సవరణలు లేదా ఆధార్ ఆధారిత సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేయవలసిన వారు తమ మండలాల్లో ఉన్న ఆధార్ కేంద్రాలను సంప్రదించవచ్చని, దుమ్ముగూడెం పంచాయతీ కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయం, చర్ల ఎంపీడీవో కార్యాలయం తాసిల్దార్ కార్యాలయం, భద్రాచలం బ్యాంకులు, పోస్ట్ ఆఫీసులు మరియు త్వరలో పంచాయతీ కార్యాలయంలో ఆధార్ సేవలు అందుబాటులోకి రానున్నాయని, అవసరమైతే బూర్గంపాడు మరియు భద్రాచలం దగ్గరలోని స్కూల్ ఆధార్ బృందాన్ని సంప్రదించవచ్చని అన్నారు. మెగా ఆధార్ క్యాంపును విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన భద్రాచలం ఇన్చార్జి తాసిల్దార్ డానియల్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ ఆఫీస్ ఏవో రాజేంద్రనాథ్, వంశి డిస్టిక్ మేనేజర్ స్కూల్ ఆధార్, భూక్య మోహన్ టెక్నికల్ పర్సన్, సత్యేంద్ర కుమార్ టెక్నికల్ మేనేజర్, కుమార్ కంప్యూటర్ మాన్ హోల్డర్ మరియు సబ్ కలెక్టర్ కార్యాలయం సిబ్బంది మెగా క్యాంప్ విజయవంతం అవ్వడానికి సహకరించిన ప్రజలకు ప్రత్యేకంగా అభినందించారు.




# గోటి కోటి తలంబ్రాల వరి విత్తనాలకు భద్రాద్రి దేవస్థానంలో పూజలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రీరామనవమిని పురస్కరించుకుని నిర్వహించే శ్రీస్వామి వారి కళ్యాణంలో వినియోగించే గోటి కోటి తలంబ్రాల వరి విత్తనాలకు బుధవారం ప్రత్యేక పూజలు జరిగాయి. వివరాలలోకి వెళ్ళగా ... కోటి గోటి తలంబ్రాల 15వ మహా యజ్ఞానికి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన శ్రీకృష్ణ చైతన్య సంఘం అధ్యక్షుడు కళ్యాణ అప్పారావు శ్రీకారం చుట్టారు. ఈ తరుణంలో గోటి కోటి తలంబ్రాల వరి విత్తనాలకు కళ్యాణ అప్పారావు బృందం పూజల నిర్వహించారు. వరి విత్తనాలను రామనామ స్మరణలతో వరి విత్తనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి భద్రాచలం తీసుకువచ్చి స్వామివారి పాదాల ఎదుట ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం తూర్పుగోదావరి జిల్లాకు తీసుకువెళ్లి స్వామివారికి కేటాయించిన ఒక ఎకరం స్థలంలో భక్తిశ్రద్ధలతో విత్తనాలను నాటి పంట పండిస్తున్నారని, అనంతరం పండిన వడ్లను తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక వంటి నాలుగు రాష్ట్రాల్లోని రామభక్తులైన 5,000 మంది మహిళలకు పంపిణీ చేసి కోటి గోటి తలంబ్రాలను సిద్ధం చేయనున్నామని, ఈ ఏడాది స్వామివారి కల్యాణానికి 800 కేజీల కోటిగోటి తలంబ్రాలు సమర్పించనున్నట్లు కళ్యాణ అప్పారావు తెలిపారు.




# నీటి శుద్ధి చేంద్రాన్ని సందర్శించిన మిషన్‌భగీరథ అధికారులు




దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల గ్రామంలో గల మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రాన్ని మిషన్ భగీరథ ఇంజనీర్ ఇన్ చీఫ్ జి.కృపాకర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్లు మరియు క్వాలిటీ కంట్రోల్ బృందంతో కలిసి బుధవారం సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా నీటి శుద్ధి కేంద్రం అంతటా పర్యటించిన ఆయన నీటి శుద్ధి ప్రక్రియ మరియు నీటి నాణ్యత పరీక్షలు దగ్గరుండి పరిశీలించారు. నీటి శుద్ధి కేంద్రం నిర్వహణ గురించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు తగు సూచనలు చేశారు. స్వచ్ఛమైన త్రాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా నీటి శుద్ధి కేంద్రంలో గల మోటార్ల పనితీరును ఫిల్టర్ బెడ్స్ ను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. నీటి శుద్ధి కేంద్రం నిర్వహణకు కావలసిన అవసరాలను అడిగి తెలుసుకున్న ఆయన త్వరలోనే వాటిని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్లు, నాణ్యతా నియంత్రణ విభాగం అధికారులు, మిషన్ భగీరథ ఖమ్మం సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శేఖర్ రెడ్డి, భద్రాద్రి జిల్లా మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ నళిని ఇంట్రా ఈఈ తిరుమలేష్, భద్రాచలం సబ్ డివిజన్ గ్రిడ్ డిఈ ఏసుబాబు, ఇంట్రా డిఈ బ్రహ్మదేవ్, ఏఈలు రాము, ఉపేంద్ర, జాన్ పాల్గొన్నారు.

# రాష్ట్ర ఐటీ శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎడమకంటి

బూర్గంపహాడ్, జూలై 17, ప్రభాతవార్త: హైదరాబాదులోని సెక్రటేరియట్ నందు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డితో పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎడమ కంటి సుధాకర్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో ఘనంగా సత్కరించి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ప్రతిమను, ప్రసాదాన్ని అందించారు.



# డీఈవోపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి

కొత్తగూడెం లీగల్, జూలై 16 – ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరావారిపై చర్యలు తీసుకోవాలని నంగారాభేరి లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ రాజేష్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. డీఈవో పదవీకాలం జూలై 2025తో ముగియనుండని, డీఈవో కార్యాలయ కార్యాలయ సిబ్బంది ముడుపులు తీసుకుని అనవసర డిప్యూటేషన్‌లు చెసినందున– ఇట్టి అవకతవకలపై ప్రత్యేక కమిటీచే విచారణ తగిన చర్యలు తీసుకొనుట, జిల్లాలో విద్యాశాఖ పరిధిలో నిర్మించిన భవనాలకు మంజూరు అయిన నిధులలో అవినీతి, మరియు నాణ్యత లేకుండా కమీషన్లు తీసుకుని నిర్మాణాలు పూర్తి చేయడం, ప్రభుత్వం నుండి విద్యాశాఖకు మంజూరు అయిన వివిధ నిధులలో అవకతవకలు, అధికారం చేతిలో ఉందని ఇష్టం వచ్చినట్లు బిల్లులు మంజూరు చేయించుకుని దోచుకోవడం సరికాదన్నారు. పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, స్కూల్ యూనిఫాంల టెండర్‌లలో అవకతవకలు, డీఈవో విధులు నిర్వర్తించిన కాలంలో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడినందున జిల్లా డీఈవోపై, విద్యాశాఖ సిబ్బందిపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి నిఘా సంస్థలచే సమగ్ర విచారణ జరిపించి, తగు చర్యలు తీసుకోగలరని కోరారు.

# పాముల దినోత్సవం సందర్భంగా అవగాహన

కొత్తగూడెం టౌన్, జూలై 16 – ప్రభాతవార్త:



ప్రపంచ పాముల దినోత్సవం సందర్భంగా బుధవారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కే.సుజాత సూచన మేరకు స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ సంతోష్, ప్రాణధార ట్రస్ట్ సభ్యులు మహేష్, ముజఫర్ ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించారు. రాజీవ్ పార్క్ వాకర్స్ తో, రామవరం లోని ఏకలవ్య స్కూల్లో, పాత కొత్తగూడెం తెలంగాణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విష సర్పాలు ప్రదర్శించి వివరించారు, "రైతు నేస్తాలైన సర్పాలను కాపాడుకుందాం వాటి బారిన పడకుండా జాగ్రత్త పడదాం" అని పిలుపునిచ్చారు. సర్పాలు జీవవైద్యంలో భాగమని, ఔషధాల తయారీకి పాము విషమును ఉపయోగిస్తారని గుర్తించి వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 లో పామును చేర్చారని వివరించారు. కీటకాలు మిడతలు,కప్పలు,ఎలుకలు పందికొక్కులు వంటి వాటి నియంత్రణకు తోడ్పడతాయని,అన్ని పాములు విషపూరితం కావని ఉద్దేశపూర్వకంగా పాములు కాటు వేయవని వివరించారు. పాము కాటు వేస్తే చేయవలసినవి,చేయకూడనివి వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ శానిటరీ ఇన్స్పెక్టర్ లు అహ్మద్, అశోక్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ వీరభద్రా చారి, ఏకలవ్య స్కూల్ ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపాల్ సైకాలజీ కౌన్సిలర్ సత్యం, స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌తో ముగిసిన టీబీజీకేఎస్ నాయకుల భేటి

- యూనియన్‌కు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది
- టీబీజీకేఎస్‌కు ఇంచార్జిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

కొత్తగూడెం, జూలై 16 – ప్రభాతవార్త:



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పార్టీకి అనుబంధంగా అనేక కార్యక్రమాలను చేపట్టాలని, ఈ దిశగా సింగరేణి ప్రాంతంలో ఉన్న పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జీలు, మాజీ మంత్రులతో సమన్వయం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం టీబీజీకేఎస్ ముఖ్య నాయకులతో కేటీఆర్ భేటీ అయ్యారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కోసం పార్టీ తరపున ఇంఛార్జిగా ఇకపై తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం వ్యవస్థాపక సభ్యులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యవహరిస్తారన్నారు. కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యకలాపాలను పార్టీ తరపున ముందుకు తీసుకుపోవాలని నిర్ణయించారు. సింగరేణి సమస్యలపై మరింత పెద్దఎత్తున పోరాటం చేయాలని ఈ సమావేశంలో ఆదేశించారు. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా ప్రభుత్వంపై ప్రజాక్షేత్రంతో పాటు అనేక ఇతర రూపాల్లో ఒత్తిడి తీసుకురావాలన్న నిర్ణయం, పది సంవత్సరాల భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికుల కోసం, సింగరేణి సంస్థ కోసం చేసిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా కార్మికుల్లోకి తీసుకుపోవాలన్న కేటీఆర్ సూచించారు. పది సంవత్సరాల కాలంలో సింగరేణి తో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్న ఏకైక లక్ష్యంతో కేసీఆర్ పనిచేశారు.కేవలం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణలను తీవ్రంగా వ్యతిరేకించిందని మన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అడ్డగోలుగా అమలు చేయడానికి వీలుకాని హామీలు ఇచ్చిన తీరుగానే సింగరేణికి కూడా మోసం చేసిందని, ఈ అంశాలను కార్మికుల దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయం సింగరేణి గనుల ప్రైవేటీకరణ కోసం బీజేపీతో కలిసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలపై గళమెత్తాలని నిర్ణయం. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు సహకారం అందిస్తుంది కార్మికులకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా నిలబడుతుంది కార్మికుల కోసం పార్టీ లీగల్ సెల్ కూడా పూర్తిస్థాయి అండగా ఉంటుంది... ఏ కార్మికునికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసిన... చట్టబద్ధంగా ఎదుర్కొనేందుకు పార్టీ లీగల్ సెల్ సహకారం అందిస్తుంది త్వరలోనే సింగరేణి ప్రాంతంలో తెలంగాణబొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం ఉంటుంది. ఈ సమావేశంలోతెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, కాపు కృష్ణ చీఫ్ జనరల్ సెక్రెటరీ, సురేందర్ రెడ్డి జనరల్ సెక్రటరీ, మాదాసు రామ్మూర్తి వర్కింగ్ ప్రెసిడెంట్, నూనె కొమరయ్య సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పార్గపల్లి రవి అధికార ప్రతినిధి, వైస్ ప్రెసిడెంట్లు వడ్డేపల్లి శంకర్ ఐలి శ్రీనివాస్ నాగెల్లి సాంబయ్య బండి రమేష్ మేడిపల్లి సంపత్ బడితల సమ్మయ్య నాగెల్లి వెంకటేశ్వర్లు గడప రాజయ్య తుమ్మ శ్రీనివాస్ హుస్సేన్ పాల్గొన్నారు.

# అథ్లెటిక్ కోచ్ నాగేందర్‌ను అభినందించి జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి

కొత్తగూడెం టౌన్, జూలై 16 – ప్రభాతవార్త:



ఇటీవల లక్ష్మీబాయి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీ గ్యాలియర్ ద్వారా డిప్లొమా ఇన్ స్పోర్ట్స్ అనలటిక్స్ ను ఏ గ్రేడ్ లో ఉత్తీర్ణత సాధించిన అథ్లెటిక్ కోచ్ పి .నాగేందర్ బాబును బద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన, క్రీడల అదికారి ఎం.పరంధామరెడ్డి డిప్లొమాను ప్రదానం చేసి అభినందించారు.ఈ సందర్భంగా పరంధామ రెడ్డి మాట్లాడుతూ... "ఈ కోర్సు క్రీడా శాస్త్రంలో అత్యంత ఆధునిక అంశాలపై నైపుణ్యాన్ని అందిస్తూ, అథ్లెట్ల ప్రదర్శనను శాస్త్రీయంగా విశ్లేషించేందుకు ఉపయోగపడుతుంది. ఈ తరహా నైపుణ్యాలు నేటి ఆటల ప్రపంచంలో అత్యంత అవసరం. యువత ఈ మార్గంలో ముందుకు సాగితే దేశ క్రీడారంగ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించగలుగుతుంది," అని చెప్పారు. ఇలాంటి ప్రతిభావంతుల సంఖ్య జిల్లాలో మరింత పెరగాలని ఆకాంక్షిస్తూ, ఆయన నాగేంద్ర భవిష్యత్తు విజయాల కోసం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా ద్రోణాచర్య అవార్డ గ్రహీత ఇండియన్ టీం చిఫ్ కోచ్ నాగపురి రమేష్, తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరి కె.సారంగపాణి, జిల్లా అథ్లెటిక్ సెక్రటరి కె.మహిధర్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టరు జి. యుగంధరెడ్డి, సెక్రటరి రాజేందర్ ప్రసాద్‌లు అభినందించారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేయాలి

- కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ

కొత్తగూడెం లీగల్, జూలై 16 – ప్రభాతవార్త:



న్యాయవాదుల సంక్షేమానికి కొత్త కోర్టులు, హెల్త్ కార్డులు, గృహ స్థలాల కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంగా నూతన న్యాయస్థానాల ఏర్పాటుకు కృషి చేయాలని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ కోరారు.బుధవారం న్యాయవాదుల సంఘం లైబ్రరీ హాల్ నందు కాంగ్రెస్ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు వెల్లంకి వెంకటేశ్వరరావు అధ్యక్షతన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మోతుకూరి ధర్మారావు,నాగ సీతారాములు,రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్ర కమిటీ సభ్యులు జే.బీ.శౌరి, జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్‌ల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,ఉమ్మడి జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావుల ద్వారా ప్రభుత్వం దృష్టికి ఈ విషయాలను తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఎస్సీ ఎస్టీ కోర్టు,ఫ్యామిలీ కోర్టు,లేబర్ కోర్టు వంటి నూతన న్యాయస్థానాల ఏర్పాటుకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, గవర్నమెంట్ ప్లీడర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,కొత్తగా నోటరీ నోటిఫికేషన్ విడుదల చేయాలని,2019 తర్వాత ఎన్రోల్ అయిన ప్రతీ న్యాయవాదికి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని,ప్రస్తుతం ఉన్న హెల్త్ కార్డ్ ల పరిమితిని రెండు లక్షల నుంచి ఐదు లక్షల రూపాయలకు పెంచాలని కోరారు.అలాగే అర్హులైన న్యాయవాదులకు గృహ స్థలాలు మంజూరు చేయాలని,న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు ప్రభుత్వం సంకల్పబద్ధంగా ముందుకు వస్తుందని,నూతన న్యాయస్థానాల ఏర్పాటుతో పాటు వాటికి సంబంధించిన న్యాయసౌధాల నిర్మాణం,న్యాయమూర్తుల నివాస గృహాల నిర్మాణం కోసం ప్రయత్నాలు ప్రారంభిస్తామని సన్మాన గ్రహీతలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భాగం మాధవ్ రావు,రేపాక వెంకటరత్నం,పలివెల సాంబశివరావు, వి.వి.సుధాకర్ రావు, వై.వి.రామారావు, రావి విజయ్ కుమార్,ఊట్ల రాజేశ్వరరావు,ఎర్రపాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను కలిసిన కాపు దంపతులు

కొత్తగూడెం టౌన్, జూలై 16 – ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ, టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ దంపతులు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ కు పూల మొక్కను బహుకరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వారికి కేటీఆర్ సూచించారు. కొత్తగూడెం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని చెప్పారు.

## సంవత్సరానికి 20 రూపాయిల ప్రీమియంతో 2లక్షల ప్రమాద భీమా...

**- మృతుల కుటుంబాలకు చెక్కులు అందజేత**

కొత్తగూడెం/సుజాతనగర్, జూలై 16 - ప్రభాతవార్త:





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన బానోతు జైత్రం, కునుషోత హత్తి రామ్‌లు ఇటీవల మరణించారు. వారి నామినీలకు ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన (పీఎంజేజేబీవై) పథకం క్రింద రెండు లక్షల రూపాయిల చెక్కులను భద్రాద్రి కొత్తగూడెం ఎల్.డి.ఎం రామిరెడ్డి. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ పృథ్వీరాజు, అశోక్ చక్రవర్తి అందించారు. ఈ సందర్భంగా ఎల్. డి. ఎం. మాట్లాడుతూ... పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై పథకాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అద్భుతమైన పథకాలనీ, కేవలం సంవత్సరానికి 436 రూపాయిలతో జీవిత బీమా, 20 రూపాయిలతో ప్రమాద భీమా పొందవచ్చని తెలిపారు. అన్ని బ్యాంక్ శాఖలు, పోస్ట్ ఆఫీసుల ద్వారా ఈ పథకం పొందవచ్చని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల ప్రకారం ప్రతి గ్రామపంచాయతీలో అవగాహన. ఇన్సూరెన్స్ నమోదు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి ఇన్సూరెన్స్ చేయించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో విడ్స్ స్వచంద సంస్థ సీసీ నాగరాజు, కౌన్సిలర్స్ నవీన్, పవన్ కుమార్, కళ్యాణి, సెర్ప్ సిసి శిరీష, బ్యాంక్ మిత్ర చందులాల్, వివో ఏ లీలా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సియస్‌పి జిల్లా కోఆర్డినేటర్ కిషోర్, సియస్‌పిలు పాల్గొన్నారు.

## బండి సంజయ్ గారు సచార్ కమిటి నివేదిక చదవండి

**- బీసీల జాబితా నుండి బీసీ ముస్లింలను ఎలా తొలగిస్తారు**

**- ఇదేనా సబ్ కే సాత్ సబ్ కా వికాస్**

కొత్తగూడెం టౌన్, జూలై 16 - ప్రభాతవార్త:



బీసీల జాబితా నుండి ముస్లింలను తొలగించాలని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కోరటం అన్యాయం అని రాష్ట్ర మైనార్టీ నాయకులు, కొత్తగూడెం ఉర్దూ ఘర్ చైర్మన్ డాక్టర్ నయీమ్ ఖురేషి ఆవేదన వ్యక్తం చేశారు. దేశం లో ముస్లిం లు ఆర్థికంగా, సామాజికంగా ఏంతో వెనుకబడి ఉన్నారని చెప్పారు. సచారా కమిటీ నివేదిక ఒక్క సారి బండి సంజయ్ గారు చదువుకోవాలని ఖురేషి సూచించారు. పలు కమిటీలు ముస్లిం ల వెనుకబాటుపై నివేదికలు ఇచ్చాయాని వాటి సిఫార్సులు అమలు చేయటం లో బండి శ్రద్ధ చూపాలన్నారు. అప్పుడే ప్రధాని మోడీజీ నిత్యం చెప్పే సబ్ కే సాత్ సబ్ కా వికాస్ సాధ్యం అవుతుందన్నారు. ఇప్పటికైనా సంజయ్ వ్యాఖ్యలు ఉప సంహారించుకోవాలన్నారు. దళితుల కంటే ముస్లిం లు వెనుకబడి ఉన్నారన్నారు. ప్రభుత్వ సర్వీసుల్లో ముస్లిం ల వాటా చాలా తక్కువగా ఉందన్నారు.

## ములకలపల్లి ఎస్సీ బాయ్స్ హాస్టల్లో వార్డెన్ తన స్నేహితులతో కలిసి అసాంఘిక కార్యకలాపాలు

**- హాస్టళ్లలో మద్యం సేవించి విద్యార్థులను చితకబాదిన హాస్టల్ వార్డెన్ శ్రీధర్ తన స్నేహితులను వెంటనే శిక్షించాలి**

**- హాస్టళ్లలో మద్యం సేవించి డ్యాన్స్ వేసిన వార్డెన్ శ్రీదర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి : ఎస్ఎఫ్ఐ**

ములకలపల్లి, జూలై 16 ప్రభాతవార్త :





ఎస్సీ బాయ్స్ హాస్టల్ లో వార్డెన్ శ్రీదర్ తన స్నేహితులతో కలిసి మద్యం సేవించి డ్యాన్స్ లు వేస్తూ హాస్టల్ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేసిన హాస్టల్ వార్డెన్ తన స్నేహితులను వెంటనే అరెస్టు చేయాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు వంజరాపు సూర్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో హాస్టల్ ముందు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో మద్యం సేవిస్తూ డ్యాన్స్ వేస్తూ హాస్టల్ లో వార్డెన్ శ్రీదర్ తన స్నేహితులతో కలిసి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడుతూ విద్యార్థులను విచక్షణ రహితంగా కోడుతూ మద్యం మత్తులో విద్యార్థులను చితకబాదినరని కసాయి వార్డెన్ శ్రీదర్ తన స్నేహితులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి, చరణ్, వంశీ, మోహన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదేశించిన సీఎండీ బలరాం**

**- పాల్గొన్న డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు**

కొత్తగూడెం, జూలై 16 - ప్రభాతవార్త:



అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో సింగరేణి సీఎండీ బలరాం బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. హెడ్డాఫీస్ నుంచి డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు సింగరేణి భవన్, సింగరేణి ప్రధాన కార్యాలయం నుండి పాల్గొన్నారు. సింగరేణి అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ ల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారు పలు సూచనలు చేశారు. పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో కార్మికులకు సంబంధించిన సమస్యలను జాప్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని, త్వరితగతిన పూర్తి చేయాలని , విధులకు గైర్హాజరు అయ్యే కార్మికులు సక్రమం గా విధులకు హాజరయ్యేలా కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు 11 ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో ఏరియాల వారీగా విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులకు తీసుకునే క్రమశిక్షణాచర్యలపై, కారుణ్య నియామకాల ద్వారా నియామకమైన మహిళా ఉద్యోగులకు నిర్దిష్టమైన పనులను కేటాయించే విషయం పై, పదవీ విరమణ పొందే ఉద్యోగుల సిఎంపిఎఫ్, పెన్షన్ క్లెయిమ్, గ్రాట్యుటీ, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు, కారుణ్య నియామకాలు మరియు ఏరియాల వారీగా గల క్వార్టర్స్ వివరాల వంటి అంశాలపై సమీక్షించారు. అలాగే కార్మికుల సంక్షేమనికి సంబంధించి ఎటువంటి ఫైల్స్ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కార్మిక సంక్షేమం విషయం లో ఎటువంటి నిర్లక్షం వహించకూడదు అని చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో జీఎం (సి డి ఎన్) ఈ డి (కోల్ మూవ్మెంట్) ఎస్‌డి ఎం. సుభాని, జీఎం(పర్సనల్)ఐఆర్ పిఎం కవితా నాయుడు, జీఎం(పర్సనల్) ఆర్‌సి బెనెడిక్ట్ నికోలస్, జీఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జీఎం(పర్సనల్) ఈఈ సెల్ ఏజీఎం మురళీధర రావు, ఏజీఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజీఎం(పర్సనల్) లు కే.అజయ్ కుమార్, కేసా నారాయణ రావు, 11 ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులు సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పాల్వంచ సొసైటీకి పంట రుణాలకు రూ. 33 లక్షలు మంజూరు

**- సొసైటీ అధ్యక్షులు కొత్వాల**

**- కొత్త రుణాలకు అర్హులైన రైతులు ఆగస్టు 1 నుంచి దరఖాస్తు చేసుకోవాలి: కొత్వాలి**

పాల్వంచ టౌన్, జూలై 16 - ప్రభాతవార్త:



పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా రైతులు పంట రుణాలకు గాను రూ. 33 లక్షలు మంజూరు అయ్యాయని సొసైటీ అధ్యక్షులు, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పాల్వంచ సొసైటీ కార్యాలయంలో పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... 2025-26 ఖరీఫ్ సీజన్‌కు గాను డీసీఎంఎస్ ద్వారా ఇప్పటి వరకూ రుణాలు పొందని కొత్త వారికి, సొసైటీ ద్వారా రుణాలు తీసుకున్న రైతులకు వారి అర్హత ప్రకారం అదనంగా ఇచ్చుటకు కేటాయించారన్నారు. కొత్తగా రుణాలకు దరఖాస్తు చేసుకునే రైతులు ఆగస్టు 1వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని కొత్వాల అన్నారు. రైతులు తమ భూమి వివరాలతో పట్టాదారు పాసుబుక్, 1బి, పహాని, ఈసి, నో డ్యూస్, ఆధార్ తో పాటు నాలుగు ఫోటోలు సొసైటీ కార్యాలయంలో ఇవ్వవచ్చని అన్నారు. సొసైటీ ద్వారా రైతులకు ఎమ్మార్పీ ధరలకే ఎరువులు, సబ్సిడీపై విత్తనాలు పంపిణీ, ధాన్యం కొనుగోలు, సభ్యులకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, రుణాల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని కొత్వాల అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ్మోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, సామా జనార్దన్ రెడ్డి, మైనేని వెంకటేశ్వరరావు, జరబన సీతారాం బాబు, భూక్య కిషన్, నిమ్మల సువర్ణ, బర్ల వెంకటరమణ, సొసైటీ సీఈఓ జి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## గ్యాస్‌స్టవ్, సిలిండర్ వితరణ

లక్ష్మీదేవిపల్లి, జూలై 16 - ప్రభాతవార్త:

లైన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో కూర బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ మరియు నరేంద్రుల రిషి సహకారంతో గ్యాస్ స్టవ్ మరియు సిలిండర్‌ను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లగడపాటి రమేష్ మాట్లాడుతూ... కూర బాలకృష్ణ చాలేబుల్ సర్వీస్ ద్వారా గదా 15, 16 సంవత్సరాలు నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి కూర శ్రీధర్‌ని అభినందించారు. మీరు ఇలాగే ముందు ముందు కూడా అనేక సేవా కార్యక్రమాలు చేయాలని మా యొక్క కోరిక దీనిలో భాగంగా ఈరోజు పెనుగడప ప్రైమరీ స్కూల్ స్కూలుకు నందు స్టవ్ ఇచ్చినందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు నరేంద్రుల రిషి కూడా సిలిండర్ ఇచ్చినందుకు వారికి కూడా ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూర బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ వ్యవస్థాపక అధ్యక్షులు కూర శ్రీధర్, నరేంద్రుల రిషి, క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఫోటో సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- వృత్తి నెపుణ్యం పెంచుకోవాలి
- ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి భరోసా
- ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్

కారేపల్లి జులై 16 ప్రభాతవార్త :



ఫోటో, వీడియోగ్రాఫర్లు సాంకేతికతను అందిపుచ్చుకోని వృత్తినైపుణ్యం పెంచుకోవటంతోనే భవిష్యత్తు ఆదారపడి ఉందని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె.హుస్సెన్ అన్నారు. కారేపల్లి మండల ఫోటోగ్రాఫర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు హుస్సెన్ మాట్లాడుతూ మారుతున్న సాంకేతికత కు అనుగుణంగా వస్తున్న మార్పులను ఫోటోగ్రాఫర్లు గమనించాలన్నారు ఫోటోగ్రాఫర్లకు వృత్తే ఆస్తి అని దానిలో సృజనాత్మకత చూపగల్గితే అందరి అభిమానంతో పాటు తన అభివృద్ధి కి బాటలు వేస్తుందన్నారు. నేడు ఫోటో, వీడియో గ్రాఫర్లు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నారన్నారు. సాంప్రదాయ చిత్రీకరణతో పాటు కస్టమర్ల అభిష్టం మేరకు సాంకేతికతను జోడిరచాల్సి ఉంటుందన్నారు. ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమానికి కుటుంబ భరోసా పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. రూ.10 కట్టితో రూ.1.70 లక్షలు భీమా, రూ.100 కడితో రూ.2.50లక్షలు భీమ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 138 మంది మృతుల కుటుంబాలకు సుమారు రూ.3 కోట్లు పంపిణి చేసినట్లు తెలిపారు. కుటుంబ భరోసాకు ప్రత్యేక యాప్‌ను వినియోగిస్తున్నట్లు తెలిపారు.

## నూతన కమిటీ ప్రమాణస్వీకారం

కారేపల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ఇల్లంగి పిచ్చయ్య, కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి యర్రబోలు సైదిరెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కమిటీ సభ్యులను సన్మానించారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చావా సంపత్‌కుమార్, కోశాధికారి నీరుడి తిరుపతిరావు, జిల్లా అధ్యక్షులు మరగాని వెంకట్, నాయకులు నాగరాజు దేవర, వేముల నర్సింహారావు, కనికొండ అశోక్, తిరుమలరావు, కనకరావు, బాబా, కమతం రఘు, ఎస్.ఆదినారాయణ, లక్ష్మన్, రియాజ్, సీహెచ్.రాధాకృష్ణ, కుమ్మరి పాపారావు, కన్ని, అన్వర్, కొండ జ్యోతిబాసు, మేదరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.






# ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలి

- నాటిన ప్రతి చెట్టు సంరక్షించాలి
- ఎంపీఓ రవీంద్ర ప్రసాద్

కారేపల్లి జులై 16 ప్రభాతవార్త :



గ్రామాల్లో ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలని వాటిని సంరక్షించే బాధ్యత అందరి పైన ఉందని ఎం పి ఓ రవీంద్ర ప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి సంత ఆవరణలో 400 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపీఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల నుండి బయటపడాలంటే తప్పనిసరిగా చెట్లు పెంపకం ఎంతో అవసరం అన్నారు.భూముల్లో మొక్కలు నాటడం, వాటి పెంపకంపై ప్రభుత్వం ప్రత్యేక శద్దవహించి చర్యలు తీసుకుంటుందన్నారు. కాలువల వెంట, నీటి వనరుల వద్ద గుర్తించిన స్థలాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని అన్నారు.హరితహారం కింద నాటేందుకు అవసరమైన మొక్కలను మనమే తయారు చేసుకుని దిశగా అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో హరితహారం ద్వారా పచ్చదనం గణనీయంగా పెరిగిందని, ఇదే స్పూర్తితో భవిష్యత్లో సైతం మొక్కలు పెంచడానికి, వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కోటేశ్వరరావు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్ రావు ఈ జి ఎస్ సి సి సుధీర్ ఫీల్డ్ అసిస్టెంట్ బాయ్ అమ్మ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కుంటుపడి అంధకారంగా మారుతున్న గ్రామాలు: తాళ్లపల్లి

కొణిజర్ల జులై 16 ప్రభాతవార్త :

స్పెషల్ ఆఫీసర్ల పాలనలో గ్రామాలు ఎక్కడికక్కడ అభివృద్ధి కుంటుపడి అంధకారంగా మారుతున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ ఆరోపించారు. బుధవారం మండల పరిధిలో లక్ష్మీపురం గ్రామపంచాయతీలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి, అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి, పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ మాట్లాడుతూ గ్రామంలో వీధిలైట్లు లేక, వీధులు అంధకారంగా మారుతున్నాయని, ఎక్కడికక్కడ పారిశుధ్యం కుప్పలు తెప్పలుగా పేరుకుపోయి, డ్రైనేజీలు పూడికి తీయకపోవడంతో మురుగు పేరుకొని దుర్గంధం వెదజల్లుతున్నాయని, ఇలానే మండల పరిధిలో అన్ని



గ్రామాల్లో పరిస్థితి దయనీయంగా మారి, స్పెషలాఫీసర్ల పాలనలోను గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడి అంధకారంగా మారడం దుర్భరం అని తెలిపారు. వెంటనే అధికారుల స్పందించి గ్రామాల్లో ప్రజలకు మెరుగైన జీవన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్మిక మండల కార్యదర్శి చింతపల్లి ప్రసాద్, గోంగూర కనకయ్య, భానోత్ హరిచంద్, శీలం ఉమా, గోంగూర సీతమ్మ, శీలం యాలాద్రి, తాటికొండ రాణి, తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియాతో సత్ఫలితాలు..

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో,ప్రభాతవార్త:



వ్యవసాయ రంగంలో నానో యూరియాతో సత్ఫలితాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. బుదవారం మల్లంపల్లి మండలం రామచంద్రపురం గ్రామంలోని స్నేహ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ కేంద్రం లో వ్యవసాయ శాఖ, ఇఫ్కో సంయుక్త ఆధ్వర్యం లో నానో యూరియా ప్లస్, నానో డీఏపీ పై ( డ్రోన్ తో పిచికారి చేసే )అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో డ్రోన్ ద్వారా నానో యూరియా పొలాల్లో వేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నానో యూరియా విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నదని అన్నారు. రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని నానో సాంకేతికత పరిజ్ఞానంతో మొట్టమొదటిసారిగా యూరియాను ద్రవ రూపంలో తీసుకువచ్చిన ఘనత ఓ భారతీయుడిని ఇది దేశానికే గర్వకారణం అన్నారు. సత్వర ప్రయోజనం అందించే నానో యూరియా గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నానో యూరియా వాడకం పై రైతులకు అవగాహన కల్పించుటకు వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలతో సమావేశాలు నిర్వహించాలన్నారు. నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. రైతు శిక్షణ కార్యక్రమాలు ప్రదర్శన నిర్వహించి నానో యూరియాను ఎలా ఉపయోగించాలి రైతులకు ప్రత్యక్షంగా చూపించాలన్నారు. నానో యూరియా వాడకం వల్ల అధిక దిగుబడి, ఖర్చు తగ్గడం, భూసార



పరిరక్షణ, పర్యావరణహితం కలుగుతుందన్నారు.లాభదాయకమైన ఆయిల్ పామ్ పంట సాగుకు రైతులు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. పంట సాగుకు ముందుకువచ్చే రైతులకు ప్రభుత్వ సబ్సిడీలతో పాటు, ఇతర అన్ని విధాల తోడ్పాటును అందిస్తామని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, ఇఫ్కో డిఎం విశాల్ షిండే, స్నేహ ఎఫ్ పి ఓ సి ఈ ఓ చాంద్ పాషా, ఎఫ్ పి ఓ డైరెక్టర్లు అశోక్, పోరిక ప్రమీలా, కవిత, ఎం పి డి ఓ హనుమంత్ రావు, , టిజివిబి బ్యాంక్ మేనేజర్, మండల వ్యవసాయ అధికారులు నల్లెల్లా శ్రీధర్, పరమేశ్వర్, ఏ ఈ ఓ రామ్‌చంద్రాపూర్ కావ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# కులమత బేధాలు లేకుండా ఐక్యమత్యంగా ఉండాలి

- ఫెలోషిప్ అధ్యక్షుడు మధుసూదన్, మండల అధ్యక్షుడు ప్రేమ్ సాగర్

కారేపల్లి జూన్ 16 ప్రభాతవార్త :

కులమత బేధాలు లేకుండా ఉండాలని ఫెలోషిప్ అధ్యక్షులు తన్నీరు మధుసూదన్ రావు మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి ఏసుక్రీస్తు ప్రార్థనా మందిరం సీతారాంపురం బాబురావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరి క్షేమంగా ఉండాలని మంచి పరిపాలన జరగాలని అందరూ ఐకమత్యం కలిగి ఉండాలని కోరారు. కులమత బేధములు లేకుండా సహోదర భావము కలిగి ఉండాలని మండల సేవకులు అందరూ వర్షాల కొరకు ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. రైతులు బాగుంటేనే మనమందరము బాగుంటాం దేవుడు రైతులను కనికరించి మంచి వర్షాలు కురిసి మంచి పంటలు పండాలని అందరూ ఆశిస్తున్నట్లు తెలిపారు. దాన్నిబట్టి సేవకులు జాలి ప్రేమ కరుణ క అనాధలకు పేదలకు దిక్కులేని వారిని ఆదరించమని బైబిల్ గ్రంధము తెలుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలోమండల సెక్రెటరీ విలియం కేరి గౌరవ అధ్యక్షులు పాల్ రాజ్ భక్త సింగ్ సాల్మన్ కమలాకర్ లాజరు ప్రసాద్ స్టీఫెన్ పాల్ సుదర్శన్ జాయింట్ సెక్రెటరీ జాన్ ప్రకాష్ సువర్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల భవిష్యత్తు మా బాధ్యత

-పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం
-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
-స్వయం సహాయ సంఘాలకు 3.2 కోట్ల చెక్కులు అందజేత
-లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ

దమ్మపేట రూరల్ జూలై 16 (ప్రభాతవార్త) : కోటి మంది మహిళలను లక్షాధికారులను చేయడమే తమ ప్రభుత్వ బాధ్యతని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలలో నిర్వహించిన మహిళా శక్తి సంబరాల కార్యక్రమానికి ఐటీడీఏ పీవో రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ సొరవ్ శర్మ, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , ఐ డి సి చైర్మన్ మువ్వ విజయ్ బాబుతో కలిసి మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో పాల్గొని సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులు,రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, రేషన్ ద్వారా సన్న బియ్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 కాస్మోటిక్ ఛార్జీలు అందిస్తుందని తెలిపారు. గత పాలకుల హయంలో నిర్లక్ష్యానికి గురైన మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం మహిళల పేరు మీద గ్యాస్ సిలిండర్, ఇంటి పట్టా ఇచ్చి మహిళలను గౌరవిస్తుందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గత పాలకుల మాయమాటలు నమ్మి రెండుసార్లు అవకాశం ఇచ్చామని కానీ గత పాలకులు ప్రాజెక్టుల పేరుతో



దోచుకున్నారని ,ధనిక రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారన్నారు. వారు చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే నేడు ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఇది ఇందిరమ్మ ప్రభుత్వం అని చెప్పటానికి చాలా గర్వంగా ఉందన్నారు. మీరంతా ఆశీర్వదిస్తే వచ్చిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలు సుమారు 66 లక్షల మంది సభ్యులుగా ఉన్నారని గతంలో వయోపరిమితి ఉండేది మనం ప్రభుత్వం నిబంధనలను సవరించి మహిళలకు ఎక్కువ మందికి అవకాశం కల్పించామన్నారు. ఆడబిడ్డ దృష్టవశాత్తు మృతి చెందితే రెండు లక్షల ఇన్సూరెన్స్, ప్రమాదవశాత్తు మృతి చెందితే 10 లక్షల ఇన్సూరెన్స్ ను అందించే విధంగా ప్రీమియం చెల్లించింది మన ప్రభుత్వం అన్నారు. మన ప్రభుత్వం వచ్చినా 18 నెలలలో 865 కోట్లు పావలా వడ్డీ కింద మీ ఖాతాలో జమ చేసింది అన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గానికి 3కోట్ల 23 లక్షల చెక్కును అందిస్తున్నామన్నారు. మహిళా సంఘాలతో పెట్రోల్ బంకులు, బస్సు కొనుగోలు చేసి వాటికి నగదు ఇచ్చే కార్య క్రమాలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు మాయమాటలు చెప్పి పోవటం కాదు ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వంలో పేదవాడికి ఒక్క తెల్ల రేషన్ కార్డు కూడా అందించలేదని ఆ ప్రభుత్వం బెల్ట్ షాపులకి తెర తీస్తే, తమ ప్రభుత్వం రేషన్ కార్డులు అందించి ప్రతి పేదవానికి సన్న బియ్యం అందిస్తుందన్నారు. ప్రజలు ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని ఏ ఎన్నిక వచ్చిన తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.



**-మహిళా శక్తి సంబరాలను వైభవంగా నిర్వహించిన ఎమ్మెల్యే జారే**

మహిళా శక్తి సంబరాలను అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఉదయం నుండి నియోజకవర్గంలో అన్ని మండలాల నుంచి విచ్చేసిన డ్వాక్రా మహిళలకు సంస్కృతిక, క్రీడా పోటీలు వంటి కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు భోజన సదుపాయాన్ని కల్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వాసం రాణి, సొసైటీ చైర్మన్ ఏల్లిన రాఘవరావు, సీనియర్ నాయకులు రావు గంగాధరరావు, పగడాల రాంబాబు, చిన్న శెట్టి యుగంధర్, శ్రీరాములు ప్రసాద్, మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, నాయకులు కాక రమేష్, ఏసు మణి తదితరులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల



జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా దేవస్థాన ప్రధాన అర్చకుడు కోటి రామస్వరూప్ ఆచార్యులు... శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# భద్రాచలం ప్రధాన కూడళ్లలో టాయిలెట్స్ నిర్మాణం

-ప్రారంభించిన ఎమ్మెల్యే డా.తెల్లం, ఐటిడిఏ పీవో రాహుల్



భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దర్శనానికి వచ్చే పర్యాటకులు మరియు భక్తులు అధికంగా తిరిగే కూడళ్లలో సౌకర్యంగా ఉండేలా టాయిలెట్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం భద్రాచలం పట్టణంలోని రెవెన్యూ గెస్ట్ హౌస్ ఎదురుగా మరియు కూనవరం రోడ్డులోని డిగ్రీ కాలేజ్ ఎదురుగా సిఎస్ఆర్ నిధులతో రూ.65 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టిన మరుగుదొడ్లను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలంలో ప్రతి సంవత్సరం ముక్కోటి ఏకాదశి, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మహోత్సవాలకు ఖండంతరాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి స్వామివారి తెప్పోత్సవం, ఉత్తర ద్వారా దర్శనం, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం పట్టాభిషేకం మహోత్సవానికి వస్తూ ఉంటారని, వచ్చిన భక్తులు తప్పనిసరిగా గోదావరిలో స్నానమాచరించిన తరువాతనే స్వామివారి దర్శనం చేసుకుంటారని అన్నారు. భక్తులకు మరియు మహిళలకు సౌకర్యవంతంగా ఉండేలా గోదావరికి వెళ్లే దారిలో మరియు బస్టాండ్ ఎదురుగా, కూనవరం రోడ్ లోని డిగ్రీ కాలేజ్ సమీపంలో టాయిలెట్లు నిర్మాణం చేపట్టి ప్రారంభించడం జరిగిందని అన్నారు. టాయిలెట్లు నిర్వహణ చేపట్టే సిబ్బంది టాయిలెట్లు ప్రతిరోజు శుభ్రంగా



ఉండేలా చూసుకోవాలని, భక్తులకు మాత్రం టాయిలెట్ల వరంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, ఐ టి సి అధికారులు శ్యామ్ కిరణ్, చంగల్ రావు కనకమేడల హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ అండ దండలతో పెట్రేగిపోతున్న భూ మాఫియా

- పాల్వంచలో యదేచ్ఛగా భూ ఆక్రమణలు
- నిర్మాణాలు చేపడుతున్న అక్రమార్కులు
- చోద్యం చూస్తున్న అధికారులు
- కాసులకు కక్కుర్తి పడుతున్న సిబ్బంది

పాల్వంచ టౌన్, జూలై 16 – ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో రోజురోజుకు పెరిగిపోతున్న భూ ఆక్రమణలు. ఇప్పటికే పట్టణం లో నలుమూలల విస్తరించి ఉన్న చెరువులను సగానికి పైగా భూకబ్జాదారులు కబ్జా చేసి ప్లాట్లుగా విభజించి అమాయక ప్రజలకు అంటగడుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. భూకబ్జాలను నియంత్రించాల్సిన అధికారులకు కాసులు వడేస్తూ రాజకీయ అండదండలతో వారిని లొంగ తీసుకొని ప్రభుత్వ, చెరువు శిఖం, దేవాదాయ శాఖ, ఫారెస్ట్ మొదలగు భూములను సొంతం చేసుకోవచ్చనేది కబ్జాకోరుల వ్యూహంగా కనిపిస్తుందని పట్టణ ప్రజలు గుసగుసలాడుతున్నారు.ఇటీవల కాలంలో పాల్వంచలో జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తే, కబ్జా పర్వం ప్రతి ఒక్కరికి ఇట్టే అర్థం అవుతోంది. పట్టణ నడిబొడ్డున ఉన్న మేడికుంట చెరువు గడిచిన కొన్ని సంవత్సరాలుగా భూమాఫియా చేతుల్లోకి వెళ్లింది. ఏకంగా కబ్జా చేసి చెరువు లోనే మట్టిని నింపి నిర్మాణాలు చేపడుతున్నా అటువైపు అధికారులు కన్నెత్తి చూడకపోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటి. చింతలచెరువు, రాతిచెరువు, మేడికుంట చెరువు కబ్జాలకు గురై కుశించి పోతున్నా అధికారులలో మాత్రం చలనం లేకపోవడం విస్మయాన్ని కలిగిస్తుంది. భూ అక్రమణలపై అధికారులకు ఫిర్యాదులు ఇచ్చినా అక్రమార్కులకు నోటీసులు తో సరిపెట్టి, చర్యలు తీసుకున్నందుకు వెనకాడడం విడ్డూరంగా ఉంది . ఇదే అదునుగా కబ్జాదారులు కొద్దికొద్దిగా తాము కబ్జా చేసిన వెంచర్ల పై చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలు తలెత్తుతున్నాయి ఆ ప్రాంతంలో ప్రైవేట్ భూమితో పాటు కొంత రిజర్ ఫారెస్ట్ భూములు ఉన్నప్పటికీ కబ్జాదారులు ప్రైవేటు భూమిని ఆనుకొని ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ భూమిని



భూములను పుడుస్తు చెరువుల ఆనవాళ్లు లేకుండా చేస్తున్నారు. కాలువలను సైతం వదలని కేటుగాళ్లు పాల్వంచ పట్టణాన్ని ఆనుకుని ఉన్న రాతి చెరువు, చింతలచెరువు, మేడికొండ చెరువులు వర్షాకాలంలో నిండినప్పుడు నీరు ప్రవహించే నాలాలను సైతం భూకబ్జాదారులు కబ్జా చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది నీరు ప్రవహించే కాలువలు, నాళాలు కబ్జాలకు గురి అవ్వటం వలన కొద్దిపాటి వర్షానికే పాల్వంచ పట్టణంలో పలు ప్రాంతాలు నీట మునుగుతున్నాయి. ముఖ్యంగా లారీ అసోసియేషన్ కోయిల వాటర్ ప్లాంట్ ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలవడంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. పాల్వంచ పట్నాన్ని ఆనుకుని ఉన్న శ్రీనివాస కాలనీ పరిసర ప్రాంతాల్లో ఈ మధ్యకాలంలో పుట్ట గొడుగుల వలె వెలుస్తున్న సైతం కబ్జా చేస్తూ ప్లాట్లుగా మార్చి విక్రయాలు చేపడుతున్నారు. ఇరిగేషన్,రెవెన్యూ, మున్సిపాలిటీ, ఫారెస్ట్ తదితర శాఖల అధికారులు మామూళ్ల మత్తులో ఊగుతూ తమ వృత్తికి కలంకాన్ని అంటగడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పాల్వంచ పట్టణ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న భూ ఆక్రమణలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. హైదరాబాద్ తరహాలో పాల్వంచ పట్టణంలో భూకబ్జాలపై ప్రత్యేక విచారణ చేపట్టి హైడ్రా తరహాలో అక్రమ కట్టడాలను కూల్చివేసి కోట్లాది రూపాయల ప్రభుత్వ స్థలాలను చెరువులను కాపాడాలని ప్రజలు ప్రాధేయ పడుతున్నారు.

# పి.హెచ్.సి. లో 100 శాతం ఫలితాలు సాధించాలి

**-సిబ్బంది విధులు సమర్థవంతంగా నిర్వహించాలి**
**-డి.ఎం.హెచ్.ఓ.బి. డాక్టర్ కళావతి బాయి**




ఖమ్మం జూలై16, ప్రభాత వార్త: ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖకు నిర్దేశించిన లక్ష్యాలలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 100 శాతం పర్ఫార్మెన్స్ చూపించాలని, కొన్ని పి.హెచ్.సి.లు, యూ.పి.హెచ్.సి.లు ఎం.సి. హెచ్, ఇమ్యూనైజేషన్, ఏ.ఎన్.సి, ప్రభుత్వ ప్రసవాలలో వెనకబడి ఉంటే ఉపేక్షించేది లేదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి బాయి హెచ్చరించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్లో జరిగిన ఖమ్మం డివిజన్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యాధికారులతో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా. చందు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి మాట్లాడుతూ.. కొందరి వల్ల రాష్ట్ర స్థాయిలో జిల్లా ఆశించిన స్థాయిలో ప్రగతి ఉండకపోవడం వల్ల రాష్ట్ర అధికారుల ఒత్తిడి ఎక్కువగా వుందని, మెడికల్ ఆఫీసర్లు పూర్తి స్థాయిలో మానిటరింగ్ చేయాలని, మళ్లీ వారం రోజుల్లో ఇంకో సమీక్షా సమావేశం నిర్వహిస్తామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు. జిల్లాలో విధులు నిర్వర్తిస్తూ ఆకస్మికంగా మరణించిన ఆశ కార్యకర్త కిడ్నీ వ్యాధితో మోదుగు సులోచన, ఆశ కార్యకర్త, బస్వాపురం గ్రామం, తల్లాడ ఆమ్.పి.హెచ్.సి, మరియు వరప్రసాద్, డాటా ఎంట్రీ ఆపరేటర్, వారి మరణానికి సంతాపాన్ని ప్రకటించి, స్వచ్ఛందంగా తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా. రానా శ్రవణ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి డా. రమేష్ , కోశాధికారి డా. రత్న మనోహర్ ఆధ్వర్యంలో డి.ఎం.హెచ్.ఓ. చేతుల మీదుగా వారి కుటుంబాలకు 5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా. చందు నాయక్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామారావు, డెమో సుబ్రహ్మణ్యం , స్టాటిస్టికల్ ఆఫీసర్ నవీన్, ఎన్.హెచ్.ఎం. (డి.పి.ఓ.) దుర్గ, నాగరాజు, రవితేజ, కృష్ణ మోహన్,పి.హెచ్.సి. మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.




## నగరంలో ఘనంగా వన మహోత్సవం

ఖమ్మం కార్పొరేషన్ జూలై 16 ప్రభాత వార్త




వన మహోత్సవం కార్యక్రమాల్లో భాగంగా ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో 32 కిలోమీటర్ల రోడ్డు డివైడర్లపై వక్క (ఆరెకానట్) చెట్లను నాటే కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఉద్యాన శాఖ అధికారి రాధిక కలిసి ప్రారంభించారు. శ్రీశ్రీ సర్కిల్ నుండి విజయ కాలేజ్ వరకు సుమారుగా 810 మొక్కలను బుధవారం నాటడం జరిగింది ఇలా 32 కిలోమీటర్లు డివైడర్ మధ్యలో నాటడం మూలంగా సిటీ ఆహ్లాదకరంగాను మరియు మున్సిపాలిటీకి ఆదాయం వనరుగా మారే అవకాశం ఉంది.మధ్యస్థాయి మొక్కలు నాటి పట్టణ పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ తెలిపారు. నగరంలో పచ్చదనం పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు.

## కోయ చలక లో ఇందిరమ్మ మంజూరు పత్రాల పంపిణీ

రఘునాథపాలెం జూలై 16 ప్రభాత వార్త. రఘునాథపాలెం మండలం కోయచలక గ్రామంలో పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా మొదటి విడతగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో 20 మంది లబ్ధిదారులకు ఇల్లు కట్టుకోవడానికి మంజూరు పత్రాలుఇంద్రమ్మ కమిటీ ద్వారా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పూర్ణ మదన్ శెట్టి హనుమంతరావు సీతారాములు లబ్ధిదారులు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారు తొందరగా గవర్నమెంట్ సూచించిన విధంగా ఇల్లు కట్టుకోవాలని తెలియజేసినారు. ఇల్లు రాని వాళ్ళ ఎవరూ కూడా ఆందోళన పడాల్సిన అవసరం లేదు మరో 15 రోజుల్లో రెండో విడత ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేయడం జరుగుతుంది. వారు తెలిపారు.



## ఆధార్ మెగా క్యాంపు తేదీలను పొడిగించాలి

**-సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న మెగా ఆధార్ కార్డు క్యాంపు తేదీలను పొడిగించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం కేంద్రంగా ఏర్పాటు చేసిన మెగా ఆధార్ కార్డు క్యాంపునకు చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం,బూర్గంపాడు 4 మండలాల ప్రజలు ఆధార్ సమస్యలు పరిష్కారం కోసం అధిక సంఖ్యలో హాజరు కావడం వల్ల ఇంకా అనేకమందికి ఆధార్ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. ఆధార్ కార్డులో పేరు, డేట్ ఆఫ్ బర్త్ మార్పులు, చిరునామా మార్పులు, పిల్లలకు కొత్త ఆధార్ కార్డు మొదలగు సమస్యలపై ప్రజలు అధిక సంఖ్యలో ఆధార్ క్యాంపుకు హాజరు కావడం జరిగిందని అన్నారు. ఆధార్ అప్డేట్ కొరకు క్యాంపుకు వచ్చిన వారికి ఇతర రెవెన్యూ సర్టిఫికెట్లు అవసరం కావడంతో వెనదిరిగి వెళ్ళిపోవాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. అందుకోసం ఆధార్ మెగా క్యాంపును మరో మూడు రోజులు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. క్యాంపు నిర్వహించి వదిలేయకుండా సబ్ కలెక్టర్ ఆఫీస్ కేంద్రంగా నిరంతరంగా ఆధార్ కేంద్రాన్ని నిర్వహించాలని ఆయన కోరారు.

## యస్.బి.ఐ.టి.లో "కృత్రిమ మేధ ప్రశంసా" దినోత్సవ వేడుక

ఖమ్మం విద్యా విభాగం జూలై16, ప్రభాత వార్త: ప్రపంచ గతిని మార్చగల శక్తి కృత్రిమ మేధకు ఉందని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. బుధవారం స్థానిక కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కృత్రిమ మేధ ప్రశంసా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న కృష్ణ డిప్లొమా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రేపటి భవిష్యత్తును నేటి ఆవిష్కరణలు నిర్ణయిస్తాయని తెలిపారు. ఇంటర్నెట్ తర్వాత విప్లవాత్మక మార్పులను కేవలం కృత్రిమ మేధనే సాధించగలిగిందని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సి.యస్.ఈ. (ఏఐ అండ్ ఎంఎల్) విభాగ అధిపతి డా కె. స్ఫూర్తి మాట్లాడుతూ అతిచిన్న స్పామ్ ఫిల్టర్స్ నుండి అత్యంత కఠినమైన రోబోటిక్స్, సెల్ఫ్ డ్రైవింగ్ కార్స్ మరియు రక్షణ రంగంలో ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ప్రాముఖ్యతను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి . సి.యస్.ఈ. విభాగపు అధిపతి సుప్రియా మీనన్ ప్రిన్సిపల్ జి. రాజ్ కుమార్ అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, జె. రవీంద్రబాబు, జహీరుద్దీన్, సవిత, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## మారుమూల గ్రామంలో హోమియోపతి వైద్యశిబిరం

చర్ల, ప్రభాతవార్త : చర్ల మండలం చిన్నమిడిసిలేరు గ్రామంలో బుధవారం హోమియోపతి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పూజచే హోమియోపతి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఆరోగ్య కేంద్రంలో 67 మంది ప్రజలు ఆరోగ్య సేవలు పొందారు. ఈ సందర్భంగా డా.పూజ మాట్లాడుతూ ... హోమియో మందులు సైడ్ ఎఫెక్ట్ లేకుండా చక్కగా పనిచేసే మందులు అని, దీర్ఘకాలిక రోగాలకు,చర్మ రోగాలకు, పిట్స్, కిడ్నీ లో రాళ్ళు,స్త్రీల సమస్యలు, ఫైల్స్ మొదలగు అన్ని వ్యాధులకు ఈ మందులు చక్కగా పనిచేస్తాయని, అందరు హోమియో పతి మందులు అలవాటు చేసుకోవాలని తెలియజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొయ్యూరులో ఈ మందులు ఉచితంగా లభిస్తాయని, కనుక చర్ల మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించు కావాలని సూచించారు.



## మంచినీటి పైపులైన్ లీకేజీ .. అవస్థలు పడుతున్న గ్రామస్తులు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : మండల కేంద్రం లక్ష్మీనగరంలోని గ్రామపంచాయతీకు చెందిన పైపులైన్ లీకు అవ్వడంతో ఆ గ్రామస్తులు మంచినీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. లక్ష్మీనగరం గ్రామంలో ప్రధాన రహదారి పక్కన గ్రామపంచాయతీకు చెందిన పైపులైన్ లీకేజీ అయ్యి మంచినీరు రోడ్లపై వృధాగా పోతుంది. దీంతో అటువైపుగా వెళ్ళే పైపులైన్ ద్వారా త్రాగునీరు సరఫరా అవుతున్న పలు వీధులకు చెందిన ప్రజలు మంచినీటి కోసం అష్టకష్టాలు పడుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులకు పంచాయతీ అధికారుల దృష్టికి సమస్యను తీసుకు వెళ్ళిన పంచాయతీల్లో నిధులు లేవంటూ బదులిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. లక్ష్మీనగరంలోని రెండు, మూడు వీధులకు చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి కష్టాలపై సంబంధిత అధికారులు స్పందించి పైపులైన్ లీకేజీని అరికట్టి మంచినీటి సమస్యను తీర్చాలని ఆ ప్రాంత వాసులు కోరుకుంటున్నారు.

## నవోదయ పరీక్షలో సత్తా చాటిన ఎక్సలెంట్ భాష హై స్కూల్

పినపాక (ప్రభాతవార్త, జూలై 16:





మండలంలోని ఎక్సలెంట్ భాషా హై పాఠశాలకు చెందిన రామటెంకి స్విత్విక్, సాలెంద్ర ప్రీతం యాదవ్ అనే విద్యార్థులకు జవహర్ నవోదయ విద్యాలయానికి ఎంపికైనట్లు ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ ఎండీ యూసఫ్ షరీఫ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ వేల మంది విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్ష పోటీ పడినప్పటికీ పరీక్షలో తమ విద్యార్థి విజయం సాధించడం ఆనందంగా ఉందని చెప్పారు.ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ కరస్పాండెంట్ ఎండీ ఖాదర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించడం ఎక్సలెంట్ భాష హై స్కూల్ కి మాత్రమే సాధ్యమని అన్నారు. సందర రామటెంకి స్విత్విక్,సాలేంద్ర ప్రీతం యాదవ్ లను పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు అభినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ ఎండీ యూసఫ్ షరీఫ్, కరెస్పాండెంట్ ఎండీ ఖాదర్, డైరెక్టర్స్ ఎండి యాకుబ్ షరీఫ్, ముక్కు నర్సారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ సురేష్, ఉపాధ్యాయుల, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన కళాకారులు అందరికీ గుర్తింపు కార్డులు, పెన్షన్లు ఇవ్వాలి

**- టి.జై.పి కళాకారుల జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు మురళి మురళీధర్ పాండే డిమాండ్**

నేలకొండపల్లి, జూలై 16 (ప్రభాతవార్త :



అర్హత కలిగిన కళాకారులు అందరికీ గుర్తింపు కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని టి.జై.పి కళాకారుల జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు మురళి మురళీధర్ పాండే డిమాండ్ చేసారు. బుధవారం నేలకొండపల్లి లోని పుట్టపర్తి సాయిబాబా ధ్యాన మందిరం నందు సకల కళల పరిరక్షణ జేఏసి కళాకారుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక కళాకారుడు తెల్లగొర్ల లింగస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మురళి మురళీధర్ పాండే మాట్లాడుతూ కళాకారులకు హెల్త్ కార్డులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా అందజేయాలని ఆయన చెప్పారు. అడిషనల్ డీజీపీ తేజావత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ కళాకారులు అందరికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని, కళాకారులతో కలిసి ఈ సమావేశంలో పాల్గొనడం నా పూర్వ జన్మ సుకృతం అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం జేఏసీ నాయకులు తునికిపాటి లక్ష్మణాచారి, తేజావత్ తేజ, ఏపూరి సత్యనారాయణ, మొగిలి నాగేశ్వరరావు, వీరబాబు, అంజయ్య, మమత, వడ్డే జగన్ మోహన్ రావు, నాగయ్య, ప్రకృతిని విజయరామ తదితర కళాకారులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన పేదింటి విద్యార్థిని హరిప్రియ

**- ఉన్నత చదువులు వైపుగా తండ్రి ప్రోత్సాహంతో అడుగులు**

అన్నపురెడ్డిపల్లి, జూలై 16 (ప్రభాతవార్త):



వైద్య విద్య ప్రవేశ పరీక్షలో విద్యార్థిని కంచు హరిప్రియ తన ప్రతిభను చాటింది. వైద్య విద్యాసంస్థల్లో విద్యాభ్యాసంకు విద్యార్థులకు నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) పరీక్షలో ఉత్తీర్ణులైంది. అన్నపురెడ్డిపల్లి మండలం రాజాపురం గ్రామంలోని వ్యవసాయ కుటుంబంకు చెందిన కంచు వెంకటేశ్వరావు, వెంకటకుమారి దంపతుల కుమార్తె హరిప్రియ. తండ్రి వెంకటేశ్వరావు ప్రోత్సాహంతో ఉన్నత చదువుల దిశగా మెడిసిన్ విద్యపై మక్కువ పెంచుకుంది. జూన్ 14న వెలువడిన నీట్ ఫలితాల్లో 443 మార్కులు సాధించి. రాష్ట్రస్థాయిలో 2334 వ ర్యాంకు దక్కించుకుంది.పట్టుదలతో సాధన చేస్తే... సాధించలేనిది ఏదీ లేదనే... సామెతకు నిదర్శనంగా నిలిచింది.పలువురి నోట భళా అనిపించుకుంటోంది..

### విద్యార్థిని కుటుంబ నేపథ్యం:

హరిప్రియ కుటుంబం వ్యవసాయ కుటుంబం. కంచు వెంకటేశ్వరావు, వెంకటకుమారి దంపతులకు కుమార్తె కుమారుడు ఉన్నారు. రైతు వెంకటేశ్వరరావు వ్యవసాయాన్ని జీవనాధారంగా నమ్ముకొని తనకున్న రెండు ఎకరాలతో పాటు కొంత భూమిని కౌలుకు తీసుకొని మిర్చి తదితర పంటలు సాగు చేస్తూ తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కాలం కలిసిరాక మిర్చి పంటలో దిగుబడులు తగ్గి. ధరలు పడిపోయి. నష్టాలు పాలై అప్పులైన కుడా ఆత్మ ధైర్యాన్ని కోల్పోకుండా పిల్లల ఉజ్వల భవిష్యత్తుకి ఉన్నత చదువుల దిశగా ముందుకు నడిపిస్తున్నాడు.

### విద్యార్థిని విద్యాభ్యాసం :

కంచు హరిప్రియ పదవ తరగతి వరకు సత్తుపల్లి పట్టణంలోని కెపిఆర్ గౌతం స్కూల్లో చదివింది. ఖమ్మంలోని కృష్ణవేణి కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను పూర్తిచేసుకుని నీట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించింది. ఉన్నత విద్య మెడిసిన్ అండ్ సర్జరీ వైపుగా ప్రస్తుతం అడుగులు వేస్తోంది. తండ్రి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బిడ్డ హరిప్రియ ను వైద్యురాలు గా చుడటం తన కల అని పేర్కొన్నారు. హరిప్రియ నీట్ పరీక్షలో మంచి ర్యాంకు సాధించినందుకు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. గుర్తింపు పొందిన కళాశాల్లో ఎంబిబిఎస్లో సీట్ పొంది. కొన్నేళ్ళలోనే డాక్టర్ గా వస్తుందని. పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. హరిప్రియకు స్నేహితులు, గ్రామ పెద్దలు తదితరులు అభినందనలు తెలియజేశారు.

## పండ్ల తోటల పై ప్రత్యేక దృష్టి సారించండి

**- రోడ్డు సైడ్ ప్లాంటేషన్ అభివృద్ధికి పాటుపడండి**

**- ఏపీడి చలపతిరావు**

కామేపల్లి, జూలై 16 (ప్రభాతవార్త :



రోడ్డు సైడ్ ప్లాంటేషన్, పండ్ల తోటలపై ప్రత్యేక దృష్టి సారించాలని కల్లూరు క్లస్టర్ ఏపిడి చలపతి రావు కోరారు. బుధవారం కామేపల్లి మండ లంలో పర్యటించి రోడ్డు సైడ్ ప్లాంటేషన్,పండ్ల తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాల యంలో ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెం ట్లు,టెక్నికల్ అసిస్టెంట్ లతో నిర్వహించిన సమీక్ష సమావే శంలో ఏపీడి చలపతిరావు మాట్లాడారు.లక్ష్యసాధనకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీవో అద్దంకి శ్రీరాణి,ఈసీ దామాల వెంకటే శ్వర్లు,టెక్నికల్ అసిస్టెంట్లు భాస్కర్,బావ్ సింగ్, సుప్రియ, కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు బత్తుల రాంబాబు,అజ్మీర రమేష్, పడిగ ముత్తిలింగం, చంద్యా, మూతి శ్రీను, మాన్ సింగ్, కృష్ణ, మంజుల, కమల, కోటేశ్వరరావు, దాసరి వెంకట నరసయ్య, పర్వియా, సీనియర్ మెట్టు రాయల వీరన్న, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.




## షుగర్, బీపీ పరీక్షలు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 16 :



మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని శ్రీదేవి మెడికల్స్ షాపు వద్ద ఉచితంగా షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ స్క్రీనింగ్ టెస్ట్ తర్వాత ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు షేక్ మీరాహుస్సేన్, డాక్టర్ దుస్సా సమ్మయ్య, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, ఎం.శ్రీనివాసరావు, అడబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

**- సీపీఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 16 :



ప్రజాసమస్యలను రాష్ట్రప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అనేక గ్రామాల్లో ఎన్నో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం పద్మగూడెం(రైల్వేస్టేషన్) గ్రామంలో నిర్వహించిన సీపీఐ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనేక గ్రామాల్లో మంచినీటి సరఫరా సరిగ్గాలేదని, మురికి కాల్వలు కంపువాసన వస్తున్నాయని, ఇప్పటివరకు బావుల్లో కనీసం క్లోరినేషన్ చేయలేదని అన్నారు. గ్రామాల సమస్యలను పట్టించుకునే వారే కరువయ్యారని అన్నారు. ప్రతిగ్రామంలో సీపీఐ కార్యకర్తలు సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా నాయకులు జంగం మోహన్‌రావు, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, వేర్పుల నరేష్, ఆదర్ల రాములు, ఎనమల సుధాకర్, వి.సత్యనారాయణ, పి.శ్రీను, జి.మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పశువులను రోడ్లపై వదిలేస్తే చట్టపరమైన చర్యలు

**- మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 16 :

పశువుల యజమానులు పశువులను జాగ్రత్త చేసుకోవాలని, రోడ్లపై వదిలేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పశువుల యజమానులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సహకరించాలని, పశువులను రోడ్లపై వదిలేయడం వలన ప్రమాదాలు జరిగే అవకాశముందని, రోడ్లపైకి పశువులు రాకుండా సంరక్షించుకోవాలన్నారు. ఈ విషయంలో ఎవరైనా విరుద్ధంగా ప్రవర్తిస్తే పశువుల యజమానిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# ఇల్లెందు వార్త
## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## సీతారామ ప్రాజెక్టు వచ్చేంతవరకు పోరాటం చేస్తాం : బిఆర్ఎస్

**ఇల్లందు, అర్బన్, జూలై 16, ప్రభాతవార్త :**



ఇల్లందు నియోజకవర్గ ఏజెన్సీ రైతాంగానికి సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్ల అందించేంతవరకు అలుపెరగని పోరాటం చేస్తామని బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు సంజీవ్ నాయక్ తెలిపారు. బుధవారం పెన్షనర్స్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, ప్రస్తుత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాడు బి ఆర్ ఎస్ గవర్నమెంట్ లో మంత్రిగా ఉంటూ నేడు మంత్రిగా కొనసాగుతూ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో చేతులు కలిపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ రైతాంగాన్ని మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇల్లందు నియోజకవర్గానికి రావలసిన గోదావరి నీటిని వారి ప్రాంతాలైన పాలేరు సత్తుపల్లి ఖమ్మం జిల్లా ప్రాంతానికి తరలించి మూడో పంటకు నీరు అందిస్తూ ఇక్కడ ఒక ఎకరానికి కూడా నీరు ఇవ్వకుండా ఈ ప్రాంత రైతులకు కన్నీటిని మిగులుచుతున్నారన్నారు. పోరాటంతోనే సీతారామ ప్రాజెక్టు నీటిని ఇల్లందు నియోజకవర్గానికి తెప్పించుకుంటామని అవసరమైతే నిరాహార దీక్ష కైనా సిద్ధమన్నారు. ఇదిలా ఉండగా సంక్షేమ పథకాల పేరుట ప్రజలను మోసం చేసే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం చెందిందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లు అడ్డుపెట్టుకొని ఎన్నికలు వాయిదా వేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పందుతుందన్నారు. కేవలం ఓటమి భయంతోనే బీఆర్ఎస్ కి పెరిగిన ఆదరణతోనే ఎన్నికల వాయిదా పడుతున్నాయన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు రంగనాథ్, నబి సత్యనారాయణ భాగ్య మోనిక, లలిత్ యాకూబ్ నారాయణమ్మ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి సంజీవ్ నాయక్‌కు లేదు

**ఇల్లందు అర్బన్, జూలై 16, ప్రభాతవార్త:**



ఉమ్మడి జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు, ఇల్లందు ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నేత సంజీవ్ నాయక్ కు లేదని కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు లు అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మాదిరిగా అమలుకు సాధ్యం కాని హామీలు ఇవ్వడం కాంగ్రెస్ పనికాదని, ఖచ్చితంగా ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అసలు ఉమ్మడి ఖమ్మం జిల్లాతో సంబంధం లేని వ్యక్తి ఇల్లందుకు వచ్చి కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. సంజీవ్ నాయక్ కు ఏమైనా ఇల్లందు ఎమ్మెల్యే టికెట్ కావాలని ఉంటే కెసిఆర్ వద్దకు వెళ్లి అడగాలే కానీ ఇలాంటి విమర్శలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. 100 ఏళ్ల చరిత్ర కలిగిన పార్టీ గురించి తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఉమ్మడి జిల్లా మంత్రులు, ఇల్లందు ఎమ్మెల్యేలను శవయాత్ర చేస్తానని మాట్లాడడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోమారు కాంగ్రెస్ పార్టీ, మంత్రులు, ఎమ్మెల్యే, ప్రభుత్వంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సరైన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అదేవిధంగా నేడు జెకె కాలనీలోని బ్లాక్ డైమండ్ స్టేడియంలో జరిగే కొత్త రేషన్ కార్డులు, డ్వాక్రా మహిళలకు రుణాల పంపిణీకి వస్తున్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, యంపి పోరిక బలరాం నాయక్ పర్యటనకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో శ్రీ హర హర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందె సదానందం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్, పడిదల నవీన్, తాటి బిక్షం, ముక్తి కృష్ణ, ఈసం లక్ష్మణ్, పందిళ్ళ వెంకన్న, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవం కోసమే జీవిత పోరాటం చేసిన రాయల..

**ఇల్లందు అర్బన్, జూలై 16, ప్రభాతవార్త:**






రాయల చంద్రశేఖర్, ఎల్లన్న,యాదన్న లు తమ జీవితమంతా పీడిత ప్రజల పక్షాన నిలబడి సోషలిస్ట్ విప్లవం కోసమే పోరాడారని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు లు అన్నారు. బుధవారం రాయల చంద్రశేఖర్ మొదటి వర్ధంతి సభను పురస్కరించుకొని స్థానిక జెకె కాలనీలో ఏర్పాటు చేసిన స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు. ప్రభుత్వ వైద్యశాల, జగదాంబ సెంటర్, పాత బస్టాండ్ సెంటర్ మీదుగా చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవనం వరకు ర్యాలీగా వచ్చి ట్రస్ట్ భవన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రాయల చంద్రశేఖర్, ఎల్లన్నల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించి వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు దేశంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు మైనార్టీలను శత్రువులుగా ఎంచుకొని వేటాడి చంపుతున్నారని ఆరోపించారు. పౌర ప్రజాస్వామిక హక్కులను కాల రాస్తూ దాడులకు తెగపడుతూ భారత రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్నారని తెలిపారు. దేశంలో ఒక్క శాతం ఉన్న కార్పొరేట్ శక్తులకు దేశ సంపద, సహజ వనరులను తాకట్టు పెడుతూ ప్రశ్నించిన వారిని అర్బన్ నక్సలైట్లుగా ముద్ర వేసి జైల్లో కుక్కుతున్నారని విమర్శించారు. చత్తీస్‌గఢ్, బస్తర్ ఏరియాలో అమాయక ఆదివాసులను చంపుతూ రక్తపుటేరులు పారుస్తున్నారని, మధ్య భారతంలో భారత రాజ్యాంగం అమలు కావడం లేదన్నారు. రైతు ఉద్యమాలు, కార్మిక ఉద్యమాలను నీరుగారుస్తూ హక్కులు కాలరాస్తున్న సందర్భంలో రాయల చంద్రశేఖర్ మరణించడం రైతు ఉద్యమాలకు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, రమక్క, కేజీ రామచందర్, చిన్న చంద్రన్న, చంద్రశేఖర్ సతీమణి విమల, కెచ్చల రంగారెడ్డి, ముద్ద బిక్షం, నాయకులు నాయిని



రాజు, జగ్గన్న, అమర్ల పూడి రాము, అజ్మీర బిచ్చ, కొత్తపల్లి రవి, జాటోత్ కృష్ణ, బుర్ర వెంకన్న, యాకూబ్ షావలి, రేసు బోసు, పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ప్రవేశాలు..

**ఇల్లందు టౌన్, జూలై 16, ప్రభాతవార్త:**

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 202526 విద్యా సంవత్సరానికి డిగ్రీ, పీజీ కోర్సుల ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హత గల అభ్యర్థులు ఆగస్టు 13వ, తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వై. చిన్నప్పయ్య, కోఆర్డినేటర్ డాక్టర్ బి. నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ బిఏ, బీకాం, బీఎస్సీ కోర్సులలో చేరు విద్యార్థులు పలు కోర్సులలో 2025 26 విద్యాసంవత్సరం ప్రవేశానికి అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల అయిందన్నారు. ఆయా కోర్సులలో చేరడానికి విద్యార్థులు ఫీజు, కోర్సులు తదితర వివరాలు అధ్యయన కేంద్రం 137 ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇల్లందులో సంప్రదించాలన్నారు. ఫోన్ నెంబర్ 7382929737 సంప్రదించగలరు.

## ఉపాధ్యాయుల సమస్యల కోసం పనిచేస్తా

**ఇల్లందుటౌన్, జూలై 16, ప్రభాతవార్త:**



ప్రభుత్వానికి, ఉపాధ్యాయ సంఘాలకు అనుసంధానకర్తగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని సింగరేణి హైస్కూల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఉన్న అభ్యర్థికి ఓటేసి ఉపాధ్యాయులు బాధపడ్డ సందర్భాలు ఎన్నో ఉన్నాయని, మీరు మొన్న వేసిన ఓటు నాకోసమే వేశారని, దానిని ఖచ్చితంగా ఈ ఆరు సంవత్సరాలు ఉపాధ్యాయుల కోసం ఉపయోగిస్తానని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని హామీలను అమలు అయ్యే విధంగా చూస్తానని, అవసరమైతే ఉపాధ్యాయ సంఘాలతో అమలు అయ్యేవరకు ఉద్యమం చేస్తానన్నారు. అనంతరం పిఆర్టియు టిఎస్ సభ్యత్వ నమోదులను అందజేశారు. ఈ సమావేశంలో పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుండు. లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పి. నరసయ్య, ప్రధాన కార్యదర్శి సిహెచ్. ప్రభాకర్ రావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కె.శేఖర్ రావు, ప్రధాన కార్యదర్శి రంగారావు, ఇల్లందు మండల అధ్యక్షుడు ధారావత్. రమేష్, ప్రధాన కార్యదర్శి పి. అనిమేల్యా, అసోసియేట్ అధ్యక్షుడు, జె. శ్రీను, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బి. భాస్కర్, టి. రవీందర్, జి. కళావతి, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు దశం బాబు, ఏ. శ్రీనివాస రావు, బియం విజయ నిర్మల, ఉపేందర్, పటేల్, సుధాకర్ రెడ్డి, జె. భాస్కర్, లక్పతి, వి. లక్ష్మణ్, సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాసరావు, రవీందర్, బి. శ్రీనివాసరావు, విష్ణు ప్రియ, ధనలక్ష్మి, మహేష్, వెంకటేశ్వర్లు, రాజా గౌడ్, మంతు, కృష్ణవేణి, నరసమ్మ, నస్రిన, జరినా తదితరులు పాల్గొన్నారు.

## టైలర్స్ కు హెల్త్ కార్డులు మంజూరు చేయాలి..

**ఇల్లందు టౌన్, జూలై 16, ప్రభాతవార్త:**



టైలర్స్ కు హెల్త్ కార్డులు, ప్రత్యేక భావనాన్ని నిర్మించాలని ఇల్లందు టైలర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు షేక్ మోలానా ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న, టైలర్స్ డే ను ఘనంగా జరుపుకుంటూ వస్తున్నామనీ, వృత్తినే నమ్ముకున్న దర్జీల కుటుంబాలను ఏ రకంగా కూడా ఏ ప్రభుత్వం ఆదుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు దర్జీ వృత్తి మనుగడ ప్రశ్నార్థకరంగా మారుతుందని, కనీసం కొందరికి పని లేక దర్జీలు ఆర్థికంగా, అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దర్జీలకు వచ్చే టైలర్స్ డే రోజున విలియం హోవే భవనాన్ని నిర్మించాలని, హెల్త్ కార్డులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఆధునిక మిషన్లను అందజేయాలని విన్నవించారు. ఇదే ఇదేవిధంగా ప్రతి నియోజకవర్గంలో దర్జీలు తమ డిమాండ్లపై స్థానిక ఎమ్మెల్యే, మంత్రులకు వినతి పత్రం అందజేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వ చొరవ తీసుకుంటే ఇదే స్ఫూర్తితో కేంద్ర, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు దర్జీలను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. నేడు ఇల్లందుకు వస్తున్న మంత్రి సీతక్కకు వినతిపత్రం ద్వారా దర్జీల సమస్యలను తెలియజేస్తానన్నారు.

## నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను అందించమే లక్ష్యం

### - ఎస్‌ఈ మహేందర్

**దమ్మపేట జూలై 16 ప్రభాతవార్త:**

విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు కృషిచేస్తున్నట్లు ఎస్ఇ మహేందర్ తెలిపారు. బుధవారం మండల పర్యటనకు విచ్చేసిన ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్ అందించే ప్రయత్నంలో భాగంగా దమ్మపేట మండలం 33/11 కెవి లింగాలపల్లి సబ్ స్టేషన్‌లో 5ఎంవిఎ పవర్ ట్రాన్స్ ఫార్మర్ కెపాసిటీని రూ.1.2కోట్ల వ్యయంతో 8 ఎంవిఎ కెపాసిటీగా మార్చడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో వచ్చే లోడును దృష్టిలో పెట్టుకొని 8 ఎంవిఎ కెపాసిటీగా మార్చడం జరిగిందని ఇట్టి సబ్‌స్టేషన్ ద్వారా దమ్మపేట మండలంలోని



జమేదారుబంజర, గోపాలపురం, మల్లారం, అప్పారావుపేట, లింగాలపల్లి గ్రామాలలో గల వినియోగదారులకు, రైతులకు నాణ్యమైన నిరంతరమైన విద్యుత్ అందించడానికి ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ నందయ్య, బి వెంకటేశ్వర్లు, ఎడిఇ వెంకటరత్నం, రాంబాబు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్, బిపి టెస్టులు

**అశ్వారావుపేట రూరల్, జూలై 16 ప్రభాతవార్త:**



మండల కేంద్రం అశ్వారావుపేటలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత షుగర్, బిపి టెస్టులను నిర్వహించారు. పట్టణంలో నిర్వహించిన ఈ శిబిరానికి దాదాపు 70 మంది వచ్చి ఉచితంగా షుగర్, బిపి టెస్టులను చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు, బల్మూరి సూర్యారావు, కొరాని చలపతిరావు, జూపల్లి బ్రహ్మారావు, జూపల్లి మోహన్‌రావు, రమేష్, దూబగుంట్ల దుర్గారావు, శ్రీదేవి, శ్రీదేవి ల్యాబ్ యూనియన్ ప్రెసిడెంట్ ఆంజనేయ ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

**అశ్వారావుపేట రూరల్, జూలై 16 ప్రభాతవార్త:**

ఈ నెల 26,27తేదీలలో సిపిఐ జిల్లా మహాసభ లను జయప్రదం చేయాలని అశ్వారావుపేట పట్టణంలో మహాసభ ప్రచార కార్యక్రమం, విరాళాల సేకరణ కార్యక్రమంను బుధవారం నిర్వహించారు. సిపిఐ నాయకులు పట్టణం మొత్తం తిరుగుతూ మహాసభను విజయవంతం చేయాలని ప్రచారం చేస్తూ, విరాళాలు సేకరించారు. పట్టణంలోని వ్యాపారస్తులు తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించారు. జిల్లా మహాసభలను విజయవంతం చేయడానికి ప్రతి సిపిఐ కార్యకర్త, నాయకులు ఉత్సాహంగా ముందుకు వచ్చి తమ వంతు సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం, సిపిఐ జిల్లా నాయకులు గన్నిన రామకృష్ణ, మండల కార్యదర్శి వగ్గెల అర్జున్‌రావు,



పట్టణ కార్యదర్శి నూకవరపు విజయ్ కాంత్, సిపిఐ పట్టణ కౌన్సిల్ సభ్యులు చీపుర్ల సత్యవతి, గద్ద సూర్య కుమారి, షేక్ రిజ్వానా, షేక్ రసూల్ బి, పి చిన్నారావు, పాత కొట్టు కొండలరావు, చిన్ని వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవాగు ప్రాజెక్ట్‌ను సందర్శించిన ఇరిగేషన్ అధికారులు

### - రింగ్‌బండ వద్ద రక్షణ చర్యలు

**అశ్వారావుపేట రూరల్, జూలై 16 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని పెదవాగు ప్రాజెక్టును బుధవారం ఇరిగేషన్ అధికారులు సందర్శించారు. పెదవాగు ప్రాజెక్టు వద్ద గత ఏడాది వర్షాలతో రింగ్‌బండ కొట్టుకుపోవడంతో ప్రస్తుతం అటువంటిది పునరావృతం కాకుండా రక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా దాదాపు 1000 ఇసుక బస్తాలతో



రింగుబండకు బలం చేకూర్చే విధంగా కట్టవద్ద ఏర్పాటు చేయనున్నట్లు ఇరిగేషన్ డిఇఇ కృష్ణ తెలిపారు. ప్రస్తుతం 250 ఇసుక బస్తాలను పూర్తిచేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామకృష్ణ, ఎఇఇ తదితరులు ఉన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు పాటించాలి

### - డిఎంఅండ్‌హెచ్‌ఓ : ఎస్ జయలక్ష్మి

**అశ్వారావుపేట రూరల్, జూలై 16 ప్రభాతవార్త:**



ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహించే వారు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిని డాక్టర్ ఎస్.జయలక్ష్మి సూచించారు. బుధవారం మండల కేంద్రం అశ్వారావుపేటలో బృందంతో కలిసి పర్యటించి ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేశారు. ప్రైవేట్ ఆసుపత్రులు/క్లినిక్‌ను సందర్శించిన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో శ్రీలక్ష్మి నర్సింగ్ హోమ్ అనుమతి లేకుండా నడుస్తున్నట్లు ఇప్పటికే గమనించబడిరది కానీ వారు స్పందించకపోవడంతో నర్సింగ్ హోమ్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనుమతి లేకుండా ఎవరూ ఆసుపత్రి/క్లినిక్/డయాగ్నస్టిక్ సెంటర్‌ను ఏర్పాటు చేయరాదని డిఎంఅండ్‌హెచ్‌ఓ తెలిపారు. మీరు రిజిస్టర్డ్, అర్హత కలిగిన డాక్టర్ క్లినిక్‌కు మాత్రమే హాజరు కావాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల క్లినిక్‌లు, డయాగ్నస్టిక్ సెంటర్‌లు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం యొక్క మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, లేకపోతే చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా బృందం సభ్యులు డిఆర్ఎ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మధువరుణ్, డిస్ట్రిక్ డిఇఎంఒ ఫైజ్మోహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్‌లు పెంచాలి

### - ఇంటర్ విద్యా మండలి డిప్యూటి సెక్రటరీ హేమచంద్ర సూచన

**అశ్వారావుపేట రూరల్, జూలై 16 ప్రభాతవార్త:**

ప్రభుత్వ జూనియర్ కళాశాల అశ్వారావుపేటలో విద్యార్థుల అడ్మిషన్‌ల సంఖ్య పెరిగేలా ప్రతీ అధ్యాపకులు కృషిచేయాలని ఇంటర్మీడియట్ విద్యా మండలి డిప్యూటి సెక్రటరీ హేమచంద్ర సూచించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులను, విద్యార్థుల హాజరు, కళాశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం అధ్యాపకులతో సమావేశం నిర్వహించి



కళాశాలలో అడ్మిషన్‌లు పెంచడంతో పాటు డ్రాప్ అవుట్స్ లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతీ శనివారం తప్పనిసరిగా క్రీడలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ అనిత, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ

### - తహశీల్దార్ భగవాన్ రెడ్డి

**దమ్మపేట, జూలై 16 ప్రభాతవార్త:**



రేషన్ కార్డుల నిరంతర ప్రక్రియ అని ప్రజలు కంగారు పడి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని దమ్మపేట తహశీల్దార్ భగవాన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రభావవార్తతో ఆయన మాట్లాడుతూ వివాహం జరిగి కొత్త రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలనుకునేవారు తమ పేరును పాత రేషన్ కార్డులో పేరు ఉన్నట్లయితే రేషన్ కార్డులో పేరును తొలగించుకొనుటకు తహశీల్దార్ కార్యాలయంలో అర్జీ పెట్టుకొని ఆ పేరును తొలగించుకోవాలని అన్నారు. తర్వాత వారి పేరు మీద రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పాత రేషన్ కార్డులో పేరు తొలగించని పక్షంలో కొత్త రేషన్ కార్డు మంజూరు కాదని అది హోల్డ్ లో పడుతుందని ఇది అందరూ గమనించాలన్నారు. ఇప్పటివరకు మండలంలో 363 కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని ప్రస్తుతం వారు రేషన్ తీసుకుంటున్నారని తెలిపారు.

## మండల ఎంపీడీవోగా ఎంపీవోకి అదనపు బాధ్యతలు

**కారేపల్లి జూలై 16 ప్రభాతవార్త :**



సింగరేణి మండల ఇన్చార్జి ఎంపీడీవో గా ఎంపీ వో గా పనిచేస్తున్న మల్లెల రవీంద్ర ప్రసాద్ కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు ఎంపీడీవో పనిచేసిన సురేందర్ భూపాలపల్లి జిల్లాకు బదిలీ అయ్యారు. నూతన ఎంపీడీవో గా వచ్చేంతవరకు రవీంద్ర ప్రసాద్ ఇంచార్జి ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహిస్తారు. బాధ్యతలు చేపట్టిన ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ ను సహచర కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు అభినందించారు.

# కుర్నవల్లి సొసైటీ అక్రమాలపై చర్యలు తీసుకోండి

**తల్లాడ, జూలై 16, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని కుర్నవల్లి సొసైటీకు ఎంతో చరిత్ర ఉండగా దానిని సొసైటీ చైర్మన్, సీఈఓ సర్వనాశనం చేశారని మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు అన్నెం కోటారెడ్డి, మాజీ ఆయిల్ సీడ్స్ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ డైరెక్టర్ పోతురాజు కోటయ్య ఆరోపించారు. సొసైటీ ద్వారా రైతులకు లబ్ది చేయడం కోసం ప్రభుత్వం రైస్‌మిల్‌కు ప్రతిపాదనలు సిద్దం చేయగా అంచాలను కూడా రెట్టింపు చేసి నాణ్యత లేకుండా షెడ్డు నిర్మిస్తే గాలి ధుమారానికి నేలకొరిగిందని, ధాన్యం కొనుగోళ్ళ విషయంలో కూడా లక్షల రూపాయల్లో అవినీతి జరిగిందని, ఇటీవల నాబార్డు అధికారులు విచారించి కోటి ఆరు లక్షలు చెల్లించాలని చైర్మన్,



సీఈఓలకు నోటీస్‌లు ఇచ్చారంటే కుర్నవల్లి సొసైటీలో అక్రమాలు ఏ స్థాయిలో జరిగాయో అర్ధమవుతోందన్నారు. ఇప్పటికైనా అధికారులు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పెర్ల రామారావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

**- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు**

**- ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**కారేపల్లి,జులై 16 ప్రభాతవార్త :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో సత్తా చాటాలని గ్రామాల్లో కార్యకర్తలు అర్హులైనప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాదులు అన్నారు మండల కేంద్రమైన కారేపల్లి వైఎస్ ఎన్ గార్డెన్ యందు స్థానిక సంస్థల ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని,ఆ బాధ్యత పార్టీ నాయకులు తీసుకుని ముందుకు సాగాలని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.బుధవారం కారేపల్లి మండల కేంద్రంలోని వై ఎస్ ఎన్ గార్డెన్స్ లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,జిల్లా పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ లు మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎన్ని అడ్డంకులు ఎదురైనా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నమని అన్నారు.గత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను లూటీ చేసేందుకు ప్రజల సొమ్మును విచ్చలవిడిగా ఖర్చు చేయడంతో ప్రస్తుతం ప్రభుత్వానికి నిల్వ బడ్జెట్ తో పాటు ఆదాయం లేకపోవడం తో హామీల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆయన వివరించారు.ఎన్ని ఆటంకాలు ఎదురైనా రైతు రుణమాఫీ, మహిళలకు




ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 లకు వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తూ జనవరి 26 నుండి రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,పథకాలను ప్రవేశపెట్టి దశలవారీగా ఇచ్చిన హామీలను నిలుపుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.గత ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష రూపాయల రుణమాఫీని విడతల వారీగా విడుదల చేసి రైతుల వడ్డీలు చెల్లించి రుణమాఫీ చేశామని గొప్పలుగా చెప్పుకున్నారని ఆరోపించారు.అర్హులైన లబ్దిదారులందరికీ నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, ముందుకు సాగుతుందని అన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ప్రజలకు దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీ కులగణన చేపట్టడం జరిగిందని, ఈ కులగణన బీఆర్ఎస్, బీజేపీ పార్టీ లు తప్పుగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కార్యకర్తలు,నాయకులు ఐక్యంగా ఉండి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల,జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,రామ్మూర్తి నాయక్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య,సంత చైర్మన్ సురేందర్ మనియార్,మాజీ జెడ్పిటిసి దేవ్లా నాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి టోనీ,ఎస్టీ సెల్ నాయకులు భీముడు,హీరాలాల్, తాజుద్దీన్,హనీఫ్,షఫీ,మజీద్ పాషా,మల్లెల నాగేశ్వరరావు,నర్సింగ్ శ్రీనివాస్,మేదరి రాజా,జిల్లా నాయకులు యడ్లపల్లి సంతోష్, దొబ్బల సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంకావాలి..

**- ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**కొణిజర్ల జూలై 16 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూసి,త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు పనిచేసి సిద్ధం కావాలని వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం కొణిజర్ల మండలం, అమ్మపాలెం గ్రామంలో గల ధర్మస్థలి వెంచర్ నందు స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్డే నారాయణరావు అధ్యక్షతన నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం




ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన అభివృద్ధి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చేసి త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేసే సిద్ధం కావాలని, ప్రతి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ జెండా ఎగరాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, సూరంపల్లి రామారావు,మాజీ ఎంపీపీ గోసు మధు, సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి, కోసూరి శ్రీనివాసరావు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కామేపల్లి మండలానికి 1020 కొత్త రేషన్ కార్డులు మంజూరు

**- మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ**

**- తాసిల్దార్ సిహెచ్.సుధాకర్**

**కామేపల్లి, జూలై 16 ప్రభాతవార్త :**



కామేపల్లి మండలానికి ప్రభుత్వం 1020 కొత్త రేషన్ కా ర్డులను మంజూరు చేసిందని తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ బు ధవారం తెలిపారు.ఇల్లందు పట్టణంలో సింగరేణి కాలరీస్ హైస్కూల్ మైదానంలో గురు వారం మధ్యాహ్నం ఒంటి గం టకు నిర్వహిస్తున్న కార్యక్ర మంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతు ల మీదుగా లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయ డం జరుగుతుందన్నారు.లబ్ధి దారులు ఈ కార్యక్రమంలో పా ల్గొని కొత్త రేషన్ కార్డులను పొందాలని తాసిల్దార్ సుధాకర్ కోరారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# సిరిపురం మేజర్‌కు నీరు విడుదల చేయాలి

**తల్లాడ, జూలై 16, ప్రభాతవార్త :**



సిరిపురం మేజర్‌కు నీరు విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కార్యదర్శి అన్నారు. బుధవారం స్థానిక దొడ్డా కృష్ణయ్య భవన్‌లో అయినాల రామలింగేశ్వరావు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు ఖరీఫ్ సాగుకు సిద్దమైన రైతులు వరి నారు మళ్ళు సిద్దం చేసుకుని నారుపోసుకున్నారని, వాతావరణ పరిస్థితుల ప్రభావంతో వర్షాభావం ఏర్పడి నారుమళ్ళు ఎండిపోతున్నాయని, సీతారామ ప్రాజెక్టు నీళ్ళు ఏన్కూరు వరకు వస్తున్నాయని, కానీ పక్కనే ఉన్న సిరిపురం మేజర్‌కు నీళ్ళు అందించే దాంట్లో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. వెంటనే సిరిపురం మేజర్‌కు నీళ్ళు విడుదల చేసి నారుమళ్ళకు ప్రాణం పోయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మిట్టపల్లి గ్రామాన్ని టిబి రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి

**తల్లాడ, జూలై 16, ప్రభాతవార్త :**



తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల మిట్టపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో ప్రధానమంత్రి టిబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ టిబి వ్యాధి లక్షణాల గురించి వివరించారు. మిట్టపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా టిబి రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడి నోడల్ అధికారి పెద్ద పుల్లయ్య, టిబి సీనియర్ ట్రీట్మెంట్ సూపర్‌వైజర్స్ వై. సురేష్, నర్సింగ్ ఆఫీసర్ రాజశ్రీ, హెచ్‌వి ఝాన్సీ, పంచాయితీ కార్యదర్శి రమ, ఎఎన్ఎం పద్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాకాంబరి మాత అవతారంలో పెద్దమ్మ తల్లి

**కారేపల్లి, జూలై 16 ప్రభాతవార్త:**



ప్రతి సంవత్సరం ఆషాడ మాసం సందర్భంగా పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మవారు శాకాంబరి రూపంలో దర్శనమిస్తారు. దీని కనుగుణంగా కారేపల్లి మండల కేంద్రంలోని కొలువుదిరిన పెద్దమ్మతల్లి ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని బుధవారం శాకాంబరి మాతగా భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు రకరకాల కూరగాయలతో పాటు ఆకుకూరలతో అమ్మవారిని అలంకరించారు. పూజారీ మల్లికార్జునశర్మ, ఆలయ కమిటీ చైర్మన్ తులక నారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# అభివృద్ధిలో రేజర్ల గ్రామాన్ని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతాం...

**- రూ.కోటి 20 లక్షల రూపాయల అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే**

సత్తుపల్లి జులై 16 ప్రభాతవార్త :



ఎన్నికల ముందు గ్రామ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మేరకు నియోజకవర్గంలోనే రేజర్ల గ్రామాన్ని అభివృద్ధిలో నెంబర్ వన్ గ్రామంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు అన్నారు. మండలంలోని రేజర్ల గ్రామంలో బుధవారం కోటి 20 లక్షల రూపాయల విలువైన సింగరేణి నిధులైన రూ40 లక్షల రూపాయలతో నిర్మించిన వ్యవసాయ గిడ్డంగిని, రూ 50 లక్షల రూపాయలతో నిర్మించిన బతుకమ్మ ఘాటును, 30 లక్షల తో నిర్మించిన ఆరోగ్య సబ్ సెంటర్ , అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే దంపతులు ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో 130 గ్రామాలు ఉన్నప్పటికీ 15 ఏళ్లలో జరగని అభివృద్ధి ఈ 19 నెలలోనే రేజర్ల గ్రామాన్ని మిగతా గ్రామాలకు దీటుగా అభివృద్ధిలో తీర్చిదిద్దుటం జరిగిందని వారన్నారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్



నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి గ్రామప్రజల కోసం చేస్తున్న కృషి ఆయన సూచనలు మేరకు గ్రామంలో వలసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయటం జరుగుతుందని ఎమ్మెల్యే దంపతులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. రానున్న గ్రామపంచాయతీ,స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మనం కానుక ఇవ్వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు కోరారు. ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు అందిస్తున్న పారదర్శక పాలనలో జిల్లా మంత్రులైన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుల సహాయ సహకారాలతో నియోజకవర్గ అభివృద్ధి పథంలో నడుపుతున్నామని వారన్నారు. గతంలో ఈ నియోజకవర్గాన్ని స్వర్గీయ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, మాజీ మంత్రి జలగం ప్రసాదరావు ప్రస్తుత మంత్రి తుమ్మల నాగేశ్వరావుల బాటలో నడుస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళుతున్నామని ఎమ్మెల్యే దంపతులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, నీటిపారుదల శాఖ ఈఈ, డి ఈ ఈ,శ్రీనివాస్ రెడ్డి, మరియన్న, జే వి ఆర్ ఓ సి మేనేజర్ కళ్యాణ్ రామ్, సింగరేణి సివిల్ ఎస్ ఈ రవికుమార్, బీసీ సంక్షేమ జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస,మున్సిపల్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు, మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్ రావు, అధికారులు అనాధికారులు పాల్గొన్నారు.

# ఊరుకో సుబ్బారెడ్డి ఉంటే చాలు...

**- బిఎంఆర్ ట్రస్టు ద్వారా పిల్లలకు షూస్ అందించిన ఎమ్మెల్యే దంపతులు...**

సత్తుపల్లి జూలై 16 ప్రభాతవార్త :



సత్తుపల్లి మండలం రేజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు,కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి తండ్రి స్వర్గీయ భీమిరెడ్డి మోహన్ రెడ్డి ట్రస్ట్ ద్వారా దాదాపు లక్ష రూపాయల విలువచేసే షూస్, సాక్షులను, విద్యార్థినీ విద్యార్థులకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ చేతుల మీదుగా బుధవారం అందజేశారు. అనంతరం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలోఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులుగా భీమిరెడ్డి సుబ్బారెడ్డి మానవతా దృక్పథంతో ముందుకొచ్చిగ్రామ ప్రజలకు, సహాయ సహకారాలు అందించడమే కాకుండా,



తండ్రి స్వర్గీయ మోహన్ రెడ్డి పేరుతో బిఎంఆర్ ట్రస్టు ఏర్పాటుచేసి దానిద్వారా గ్రామంలో ప్రజలకు, విద్యార్థిని విద్యార్థులకు, చేస్తున్న సేవలు మరువలేని అని, గ్రామంలో సుబ్బారెడ్డి లాంటివారు ఒకళ్ళుంటే ఆ గ్రామ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు సుబ్బారెడ్డిని అభినందించారు. గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లకు, గ్రామ కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున హాజరై మోటార్ సైకిల్ ర్యాలీతో స్వాగతం పలికి గ్రామంలోకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధ్యక్షులు నారాయణ వరకు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు,గాదే చెన్నారావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు హాజరైన వారిలో ఉన్నారు.

# దమ్మపేట బస్టాండ్ ప్రజల కోసం కాదా ?

**- ఆర్టీసీలో పెట్రోల్ బంక్ వ్యాపారం ఎవరికోసం ?**

**- ప్రజల కోసం ప్రభుత్వాలు పనిచేయాలి**

**- ఆదివాసి గిరిజన నాయకుడు కారం శ్రీరాములు**

దమ్మపేట రూరల్ జూలై 16 ప్రభాతవార్త :

ప్రజా ప్రయోజనాల కోసమే ఆనాటి మాజీ మంత్రి జలగం ప్రసాదరావు గ్రామస్తుల సహకారంతో దమ్మ పేటలో బస్టాండ్ నిర్మించారని ఆదివాసి గిరిజన నాయకుడు కారం శ్రీరాములు అన్నారు. బస్టాండ్ ను నిరుపయోగంగా ఉండే విధంగా కొంతమంది రాజకీయ నాయకులు కుట్ర పన్నారని, కొంతమంది మహానుభావులు సేవా దృక్పథంతో నిరుపయోగంగా ఉన్న బస్టాండ్ ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు. తిరిగి బస్సు సర్వీసులు నడుస్తున్న సమయంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం గ్రామస్తులను విస్మయానికి గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల



కేంద్రంలో బస్టాండు లో ఆర్టీసీ అధికారులు కొంతమంది రాజకీయ నాయకులతో కలిసి బంకు ఏర్పాటు చేయడం సమంజసమా అని ప్రశ్నించారు. గ్రామ ప్రజల ఆమోదం మేరకే ప్రభుత్వ స్థలాలలో ప్రజలకు ఉపయోగపడే విధంగా వసతులు కల్పించాలి తప్ప ఆర్టీసీ అభివృద్ధి కోసం కొంతమంది కాంట్రాక్టు వ్యక్తుల కోసం బంకు నిర్మాణాన్ని చేపట్టడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. ఆర్టీసీ అధికారులు ఆలోచన మార్చుకొని ఆర్టీసీ నిధులతో మరోచోట స్థలం సేకరించి పెట్రోల్ బంకు ఏర్పాటు చేసుకోవాలని మండల కేంద్రంలో బస్టాండ్ ను అభివృద్ధి పరచాలని రవాణా శాఖ అధికారులను, ప్రజల తరపున కోరారు. సత్వరమే ప్రభుత్వం సమస్యను పరిష్కరించాలని ఆదివాసి నాయకులు కారం శ్రీరాములు కోరారు.




# వంద సంవత్సరాల పోరాటాల చరిత్ర సీపీఐది

**- సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు**

పెనుబల్లి, జూలై 16, ప్రభాతవార్త :



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ది వంద సంవత్సరాల పోరాట చరిత్ర అని, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ ఆశాదీపమని భాగం హేమంతరావు అన్నారు. బుధవారం మండల పరిధి లోని గట్టుగూడెం గ్రామం లో జరిగిన సీపీఐ పెనుబల్లి మండల 9వ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటుందని పేదవాడి భూమి కోసం, భుక్తి కోసం అలుపెరగని పోరాటాలు చేసిందని పాలకపక్షాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిలదీస్తూ ప్రజా ఉద్యమాలు నిర్మించిందని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో భూ పోరాటంలో విజయం సాధించామని అనేక సంవత్సరాలుగా పోడు భూములపై చేసిన పోరాటాలు చేసిన ఫలితంగా హక్కులు సాధించామని, ఇది సిపిఐ విజయమని పేర్కొన్నారు. అదే విధంగా దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని గిరిజన చట్టాలను అటవీ చట్టాలను కార్మికుల చట్టాలను మార్చివేస్తూ పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం పనిచేస్తుందని దుయ్యబట్టారు ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను దారుణంగా కాల్చి చంపుతున్నారని ఇది చట్ట వ్యతిరేకమైనదని విమర్శించారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న మైనింగ్ ను అనుయాయులకు కట్టబెట్టడానికే అడవిలో విధ్వంసకాండ సృష్టిస్తున్నారని విమర్శించారు ఇప్పటికైనా ప్రజలు ప్రజాస్వామికవాదులు బిజెపి వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ వామపక్ష భావజాలం తక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీగా అనేక సమస్యలపై పోరాడి ప్రజా సమస్యలను పరిష్కరించి ఉద్యమ పార్టీగా కొనసాగుతున్నామని ఇది ఇక్కడి కార్యకర్తల కృషి అని అభినందించారు. అదేవిధంగా భవిష్యత్ ఉద్యమ బలోపేతానికి పార్టీ కార్యకర్తలంతా ఏకతాటిగా పనిచేయాలని పిలుపునిచ్చారు ఈనెల 19, 20 వ తేదీల్లో మధిరలో ఖమ్మం జిల్లా మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభ లో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించబడుతుందని ఈ మహాసభ జయప్రదానికి కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభకు పిఎసిఎస్ డైరెక్టర్ పద్దం జోగయ్య అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగు నరసింహారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, జిల్లా నాయకులు సీతామాలక్ష్మి మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్, నాయకులు పొదిల భాస్కర్, తడికమళ్ళ యోబు, చిల్లి ముంత ముత్తారావు,సరియం నాగేశ్వరావు, పైద కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్‌ఆర్‌సి మండల చైర్మన్‌గా చెక్కిలాల సందీప్

పెనుబల్లి, జూలై 16, ప్రభాతవార్త :



నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ పెనుబల్లి మండల చైర్మన్ గా ఉప్పల చిలక గ్రామానికి చెందిన చెక్కిలాల సందీప్ ను నియమించినట్లు స్టేట్ చైర్మన్ బద్దిపడగ శ్రీనివాసరెడ్డి, ఖమ్మం జిల్లా చైర్మన్ పత్తికొండ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు బుధవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెక్కిలాల సందీప్ మాట్లాడుతూ నియమ నిబంధనలు పాటిస్తూ, సంస్థ లక్ష్యాల కోసం పనిచేస్తానన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్తానని పేర్కొన్నారు. పేదల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు.

# పాలేరు వాసికి ఓయూ డాక్టరేట్

**- భూగర్భ రసాయన శాస్త్రంపై ప్రత్యేక అధ్యయనం**

**- మహేష్ గౌడ్‌కు అభినందనల వెల్లువ**

**కూసుమంచి, జూలై 16 (ప్రభాతవార్త) :**



కూసుమంచి మండలం పాలేరు నివాసి అనంతుల మహేష్ గౌడ్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్డీ పట్టా లభించింది. మహేష్ గౌడ్ బయ్యారం ప్రాంతంలోని ఇనుప ధాతువుపై భూగర్భ రసాయనశాస్త్రం లో ప్రత్యేక అధ్యయనం అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఈ అవార్డ్ లభించింది. ఈ పరిశోధన మార్గదర్శకులుగా ప్రొఫెసర్ బీ శ్రీనివాస్ సారథ్యంలో పూర్తిచేయడం జరిగిందని, ఎప్పటికప్పుడు తనకు సహకరించిన కుటుంబ సభ్యులకు మహేష్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ ఒక సామాన్య నిరుపేద కుటుంబం నుండి ఎన్నో కష్టాలు అధిగమించి ఈ స్థాయిని చేరడం గొప్ప అనుభవం... అలాగే అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నా విద్యా ప్రయాణాన్ని కొనసాగించడం నా జీవిత లక్ష్యం. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైంటిఫిక్ గైడెన్స్ ఇవ్వడమే నా ఆశయం అని పేర్కొన్నారు. ఈ అరుదైన ఘనతతో పాలేరు గ్రామానికి పేరు తెచ్చిన అనంతుల మహేష్ గౌడ్‌ని పలువురు ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, విద్యావేత్తలు అభినందించారు.

# అల్ ఇండియ బ్రాహ్మణ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడుగా ఇంగువ రామకృష్ణ శర్మ ఏకగ్రీవంగా ఎన్నిక

**నేలకొండపల్లి, జూలై 16 ప్రభాతవార్త :**



అల్ ఇండియ బ్రాహ్మణ ప్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడుగా నేలకొండపల్లి గ్రామానికి చెందిన ఇంగువ రామకృష్ణ శర్మ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఇటీవల హరిద్వార్ లో అల్ ఇండియ బ్రాహ్మణ ప్రంట్ ( రిజిస్టర్డ్) జాతీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అల్ ఇండియ బ్రాహ్మణ ప్రంట్ తెలంగాణ రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసారు. ఈ నూతన కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఇంగువ రామకృష్ణ శర్మ తో పాటు కార్యదర్శిగా శ్రీపతి పండితారాజ్యుల భద్రిరావు, కోశాధికారిగా వెంకట ఆంజనేయశర్మ , గౌరవాధ్యక్షులుగా వెన్నంపల్లి వెంకట సత్యనారాయణశర్మ, రాష్ట్ర యూత్ అధ్యక్షుడిగా వెనంపల్లి నిషాంత్ శర్మ ను జాతీయ అధ్యక్షులు బ్రహ్మ శ్రీ మహంత్ స్వరూప్ బీహారి, జాతీయ ప్రధాన కార్యదర్శి బ్రహ్మ శ్రీ పివిఆర్ సాయినాథ్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందజేసినట్లు చేప్పారు. త్వరలో నూతన కమిటీ కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయించనున్నట్లు ఆసంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పివిఆర్ సాయినాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఆల్ ఇండియ బ్రాహ్మణ ఫ్రెంట్ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యవర్గంకు, సభ్యులకు ఈ సందర్భంగా పలువురు జాతీయ, వివిధ రాష్ట్రాల కార్యవర్గం ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# కూలి కోసం, భూమి కోసం విస్తృతంగా పోరాటాలు చేయాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు పిలుపు**

**నేలకొండపల్లి, జూలై 16 ప్రభాతవార్త :**




నిరుపేదలు కూలీ కోసం, భూమి కోసం విస్తృతంగా పోరాటాలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం అందుకు వేదిక కావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. కూలి భూమి పోరాటాలు మరింత ఉధృతం చేయాలి ఆయన చెప్పారు. బుధవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ సత్యనారాయణ భవన్ (సిపియం ఆఫీస్ ) నందు ఆసంఘం నాయకుడు కె.వి రామిరెడ్డి అధ్యక్షతన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నేలకొండపల్లి మండల మహాసభ జరిగింది. ఈ మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలకులు కూలీలను చిన్న చూపు చూస్తున్నారు ఆయన విమర్శించారు. ఫామ్ హౌస్ ల పేరు మీద ధనిక వర్గాలకి రైతు భరోసా అందిస్తున్నారని, అదే భూమి మీద రెక్కల కష్టం చేసుకుని బ్రతికే కూలీలకు ఆర్థిక సహాయం రూ.12వేలు కుటుంబంలోని మహిళలకు ఒక్కొక్కరికి రూ.2,500లు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ నిధులకు కోత పెడుతున్నదని, ఉపాధి హామీ వందరోజుల నుండి 200 రోజులకు పెంచుకునే దానికి పోరాడాలని ఆయన చెప్పారు. పెరిగిన ధరల ప్రకారం కూలి కనీసం రోజుకు రూ.600లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. జిల్లా సహాయ కార్యదర్శి యర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ రోజు కూలి ధాన్యం బదులు డబ్బు రావడం వల్ల కూలీలకు నష్టం జరుగుతున్నదని ఆయన అన్నారు. పేదలందరినీ ఐక్యం చేసి పోరాటం చేయాలని ఆయన అన్నారు. గ్రామాలలో ఉన్న వ్యవసాయ కూలీలతో పాటు రోజు కూలి మీద ఆధారపడి పనిచేసే భవన నిర్మాణరంగ కార్మికులు, రిక్షా కార్మికులు, హమాలి కార్మికులు తోపుడు బండ్ల వ్యాపారులు, సైకిల్ వ్యాపారులు, పేదలని ఐక్యం చేసి కమిటీలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. అనంతరం, నేలకొండపల్లి వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గా దుగ్గి నరసింహారావు, పెదపాక మల్లేశ్వరరావు లతో పాటు మరో 18 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నాయకులు నంద్ర ప్రసాద్, రైతు సంఘం జిల్లా నాయకులు రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, షేక్ .మెహమూదు, పోతనబోయిన పెరుమాళ్ళు, దుగ్గి జానకమ్మ, పద్మ, యడవల్లి సైదమ్మ, కొప్పుల జానకి, గాదె వెంకటేశ్వరరావు, మైకు బాబు, రాయపాటి సత్యానందం, సంపటి నాగేశ్వరరావు, గిరిజాల ఉపేందర్, కుమ్మరి లక్ష్మయ్య, ధీరావత్ నాగేశ్వరరావు, సామాల మల్లికార్జునరావు, గుండపనేని గోపి, పెదపాక భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ప్రమోషన్ బదిలీలు వెంటనే చేపట్టాలి

**- పిఆర్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు టి.రత్న కుమార్ డిమాండ్**

**నేలకొండపల్లి, జూలై 16 ప్రభాతవార్త :**




ప్రభుత్వం ఉపాధ్యా యుల ప్రమోషన్ లను, బదిలీలను వెంటనే చేపట్టాలని పి.ఆర్ టి.యు జిల్లా ఉపాధ్యక్షులు టి. రత్నకుమార్ డిమాండ్ చేసారు. బుధవారం నేలకొండపల్లి మండలం లోని వివిద ప్రభుత్వ పాఠశాలల నందు పి.ఆర్ .టి.యు సంఘం సభ్యత్వాన్ని విస్తృతంగా చేపట్టారు. ఆ సంఘం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయిన శ్రీనివాసరావు, టీ.సురేష్ ఆధ్వర్యంలో మండలంలోని కొత్తకొత్తూరు, భైరవునిపల్లి, నాచేపల్లి, మంగాపురంతండా, చినతండా, రాయగుడెం, అప్పల నరసింహ పురం, కొంగర, కట్టుకాచరం, చెరువుమాదారం ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను కలిసి సంఘ సభ్యత్వం, జనరల్ ఫండ్ క్యాంపియన్ చేసారు. ఈ సందర్భంగా టి. రత్న కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదుపై ప్రత్యేక శ్రద్ధ, గుణాత్మక విద్యను అందించడం, ఇతర సమస్యల పరిష్కారానికై ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి నాయకత్వంలో పీ.ఆర్.టి.యు కృషి చేస్తుందన్నారు. ఎమ్మెల్సీ శ్రీపాల్ కృషితో ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు రూ.700 కోట్లు విడుదల చేసారన్నారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు సిపిఎస్ రద్దు చేయాలని, హెల్త్ కార్డులు మంజూరి చేయాలని, పిఆర్సి పెండింగ్ డిఏలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేసారు. ఉపాధ్యాయ ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లోని ఖాళీ పోస్టులను డీఎస్సీ ద్వారా వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి కృషితో డీఎస్సీ 2024 అక్టోబర్ 10 వ తేదీ నియామకం తేదీగా మారుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరావు, సురేష్, రాష్ట్ర బాధ్యులు శ్రీనివాసరావు, నాయకులు నందిగామ జయరాజు, బెల్లంకొండ సత్యనారాయణ, నాళం వేంకటేశ్వరరావు, బొమ్మా శ్రీనివాసరావు, పులి అప్పారావు , గుత్తికొండ రాజు, రెహానా, అనూష, నరేష్, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.




# బచ్చోడు ఉన్నత పాఠశాలకు ఓపెన్ టెన్త్, ఇంటర్ కేంద్రాలు మంజూరు

**తిరుమలాయపాలెం, జూలై (ప్రభాతవార్త):**



బచ్చోడు ఉన్నత పాఠశాలకు ఓపెన్ టెన్త్, ఇంటర్ కేంద్రాలు మంజూరైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.కృష్ణమోహన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనుకోని పరిస్థితులతో చదువు మధ్యలోనే వదిలేసి మళ్లీ చదువును కొనసాగించాలనుకునే వారికి, క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్లలేని వారికోసం సార్వత్రిక విదా విధానం ద్వారా చదువుకునే అవకాశాన్ని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటి కల్పిస్తున్నదని, అడ్మిషన్స్ కూడా ప్రారంభమైనట్లు వారు తెలియజేశారు. చదువును మళ్ళీ కొనసాగించాలనుకునే వారికి ఇది మంచి సువర్ణ అవకాశమని వారు తెలిపారు. ఈ ప్రవేశాలు జులై 31వ తేదీ వరకు పొంద పొందవచ్చు అని, పదవ తరగతి ప్రవేశానికి వారు చదివిన టీసి, జనన ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం తోపాటు ఆధార్ కార్డు, పాన్ కార్డు, పాస్ ఫోటో సైజ్ ఫోటో తెచ్చుకోవాలని తెలిపారు. అలాగే ఇంటర్ ప్రవేశం పొందాలనుకునే వారు, పదవతరగతి మార్కుల పట్టిక, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు తో పటు పాస్ ఫోటో సైజ్ ఫోటో తో బచ్చోడు ఉన్నత పాఠశాలకు రావాలన్నారు. ఓపెన్ టెన్త్, ఇంటర్ కోర్సులకు ప్రభుత్వ గుర్తింపు కలదని తెలియజేశారు. దీని ద్వారా ఉన్న చదువులకు, ఉద్యోగాలకు మరియు పదోన్నతికి కూడ అర్హత కలదని, ఈ అవకాశాన్ని బచ్చోడు పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని, మరిన్ని వివరాలకు బి.లక్ష్మీయ, 9949546150 నెంబర్ సంప్రదించ గలరని తెలియజేశారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి బేషరత్‌గా జగదీశ్వరరెడ్డి క్షమాపణ చెప్పాలి

**- కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య డిమాండ్**

**నేలకొండపల్లి, జూలై 16 ప్రభాతవార్త :**



రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్వరరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొవాలని, బేషరతుగా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య డిమాండ్ చేసారు బుధవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో బొడ్డు బొందయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతాంగానికి అత్యంత ఉపయోగపడే భూభారతి చట్టాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తీసుకొచ్చి అనేక సంస్కరణలకు పునాది వేసినటువంటి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై అక్కసుతో జగదీశ్వర రెడ్డి మతితప్పి మాట్లాడటం అత్యంత హేయమైన చర్య అని, దీన్ని తాను తీవ్రం గా ఖండిస్తున్నట్లు ఆయన చెప్పారు. పాలేరు నియోజకవర్గంలో 58 వేల పై చిలుకు ఓట్ల మెజారిటీతో గెలిచి మంత్రి గా బాధ్యతలు చేపట్టి అహర్నిశలు శ్రమిస్తూ ప్రతీ పేద వాడి కల నెరవేర్చే ఇందిరమ్మ ఇళ్ళ మంజూరు విషయంలో అత్యంత పారదర్శకంగా వ్యవహరిస్తున్నటువంటి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై ఇష్టం ఒచ్చినట్లు మాట్లాడటం జగదీశ్వరరెడ్డి రాజకీయ శూన్యత కు నిదర్శనం అని ఆయన తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని విమర్శించే స్థాయి జగదీశ్వర రెడ్డికి ఏమాత్రం లేదని ఆయన అన్నారు. తప్పు ఒప్పుకొని జగదీశ్వరరెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పకపోతే సూర్యాపేటలో రాజకీయపరంగా రాబోయే ఎన్నికల్లో గోరీ కట్టడం ఖాయమని ఆయన ఘాటుగా హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పని చేయాలి

**తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ**

**ఆదర్శ పాఠశాలల్లో విద్యా బోధనకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలి**

**పైలెట్ ప్రాజెక్టు క్రింద 11 పాఠశాలలను 2 క్యాటగిరీలుగా అభివృద్ధి చేయాలి**

**ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పై జిల్లా కలెక్టర్ తో కలిసి సమీక్షించిన విద్యా కమిషన్ చైర్మన్**



**ఖమ్మం, జూలై 16, ప్రభాతవార్త:**
విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి బుధవారం సంబంధిత అధికారులతో మధిర నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 11 ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ మాట్లాడుతూ, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా మనమంతా ధృడచిత్తంతో పని చేయాలన్నారు. తెలంగాణ విద్యా కమీషన్ తరపున ప్రభుత్వానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రతి మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రవేశ పెట్టాలని సిఫార్సు చేశామని అన్నారు. మధిర నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలని అన్నారు. ప్రతి పాఠశాలలో టీచింగ్ సరిగ్గా జరిగేలా, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం సృష్టించాలని అన్నారు. ఈ దిశలో 11 ప్రభుత్వ పాఠశాలలను గుర్తించినట్లు, అందులో 2 పాఠశాలలను క్యాటగిరి ఒకటి క్రింద, 9 పాఠశాలలను క్యాటగిరి రెండుగా విభజించాలని అన్నారు. క్యాటగిరి 1 లోని రెండు పాఠశాలలను ఎంపిక చేసి, వాటిలో 1000 నుంచి 1200 మంది విద్యార్థులకు సరిపడా తరగతి గదులు, లైబ్రరీ, ల్యాబ్స్, స్పోర్ట్స్, కిచెన్, డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ వంటి వివిధ సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందించాలని అన్నారు. క్యాటగిరి 2 లోని 9 ప్రభుత్వ పాఠశాలల్లో కోటి నుంచి 2 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. క్యాటగిరి 1 లో సిరిపురం, జమలాపురం పాఠశాలలను ఎంపిక చేస్తున్నట్లు, వీటిని పూర్తిస్థాయిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ గా అభివృద్ధి చేయాలని విద్యా కమిషన్ చైర్మన్ తెలిపారు. క్యాటగిరి 1 లోని 2 పాఠశాలల్లో 25 నుంచి 30 తరగతి గదులు ఉండేలా చర్యలు తీసుకోవాలని, కార్పోరేట్ స్థాయిలో తరగతి గదులను డిజైన్ చేయాలని, గ్రీన్ బోర్డు, డ్యూయల్ డెస్క్, ఫ్యాన్, లైట్లు ఏర్పాటు చేయాలని, తరగతి గదిలో వెంటిలేషన్ ఉండాలని, విద్యుత్ వైరింగ్ పక్కాగా జరగాలని అన్నారు. పాఠశాలలో పిల్లలు క్లాస్ రూమ్ వెళ్ళే వాక్ వే కలర్ ఫుల్ గా, ఆకర్షణీయంగా ఉండాలని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లో గ్రంథాలయం, ల్యాబ్స్, స్పోర్ట్స్ సౌకర్యాలు కామన్ గా నిర్మించాలని తెలిపారు. పాఠశాలలో కాంపౌండ్ వాల్ తప్పనిసరిగా వుండాన్నారు. పాఠశాల అభివృద్ధి పనుల ప్రతిపాదనలు వేసే సమయంలో ఇంజనీరింగ్ అధికారులు జాగ్రత్తగా ఉండాలని, మార్కెట్ రేటుకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ద్వారా అభివృద్ధి పనులు చేయాలని అన్నారు. ఈ కమిటీలో విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రమే 30 మంది సభ్యులు ఉండాలని, వీరిలో 50 శాతం తప్పనిసరిగా మహిళలు ఉండాలని అన్నారు. పాఠశాల అభివృద్ధి పనులను స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఆమోదించాలని, చెక్కుల ద్వారానే చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. పాఠశాలలోని ఒక్కో విద్యార్థి నుంచి నామినల్ గా వేయి రూపాయల ఫీజు వసూలు చేసి స్కూల్ కార్పస్ ఫండ్ సృష్టించాలని, భవిష్యత్తులో ఎటువంటి మరమ్మత్తు పనులు, పాఠశాల నిర్వహణ కోసం ఆ నిధులు వినియోగించాలని అన్నారు. పీఎం శ్రీ, సమగ్ర శిక్ష అభియాన్, ఉపాధి హామీ నిధులను పాఠశాల అభివృద్ధి కోసం వినియోగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు మధిర నియోజకవర్గం పరిధిలో ఉన్న 5 మండలాల్లో ఎంపిక చేసిన 11 ప్రభుత్వ పాఠశాలలను పైలెట్ ప్రాజెక్టు క్రింద సంపూర్ణంగా అభివృద్ధి చేయాలని అన్నారు.

దీనిని ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలని అన్నారు. 11 ప్రభుత్వ పాఠశాలలను ఎటువంటి పొరపాట్లు చేయకుండా ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాల ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని, డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధతో చేపట్టిన కార్యక్రమంలో ఎటువంటి నిరక్ష్యానికి ఆస్కారం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, 11 పాఠశాలల్లో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. క్యాటగిరి 1 లో అభివృద్ధి పనులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు.

క్యాటగిరి 2 లో ఉన్న 9 పాఠశాలల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించి నివేదిక తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, విద్యా శాఖ ఈఈ విన్సెంట్ రావు, మండల విద్యా శాఖ అధికారులు, విద్యా శాఖ డిఈ లు, ఏఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవలందించి ఉన్నత స్థాయికి ఎదగాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం, జూలై 16, ప్రభాతవార్త**
నిజాయితీతో ప్రజలకు సేవలందించి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సిఎస్సి శిక్షణ పొందుతున్న ఎస్.హెచ్.జి. మహిళలకు సూచించారు. ఖమ్మం ఐ.టి. హబ్ లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి డిజిటల్ ఇండియా మోడల్ సి.ఎస్.సి. శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం సందర్శించారు. జిల్లాలో 153 మంది స్వశక్తి మహిళా సంఘాల సభ్యులకు శిక్షణలో భాగంగా మొదటి విడత 70 మందికి తరుణి హాట్ సెంటర్ లో శిక్షణ ఇవ్వగా, మిగతా వారికి ఐ.టి. హబ్ లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ద్వారా ఈడిపి., ఐటీ స్కిల్స్ పైన శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కామన్ సర్వీస్ సెంటర్ శిక్షణ పూర్తి చేసుకుని గ్రామాలలో వ్యాపారవేత్తలుగా కెరియర్ ప్రారంభించ నున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. సాంకేతికత విపరీతంగా పెరిగిందని, ప్రస్తుతం ఫోన్ ద్వారా ప్రతి ఒక్కరికి టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందని, పట్టణాలకు మాత్రమే పరిమితం కాదని అన్నారు. కామన్ సర్వీస్ సెంటర్ సేవలను మరింత విస్తరించవచ్చని అన్నారు. ఆధార్ కార్డ్ అప్ డేట్, బ్యాంకింగ్ సేవలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, రవాణా టికెట్ బుకింగ్, పాస్ పోర్ట్ సేవలు , హెల్త్ కార్డ్ సేవలు వంటి అనేక రకమైన సేవలు మనం సిఎస్సి ద్వారా ప్రజలకు అందించవచ్చని అన్నారు. కామన్ సర్వీస్ సెంటర్ తో పాటు జిరాక్స్ సెంటర్, జనరల్ స్టోర్స్ వంటివి ఏర్పాటు చేసి వ్యాపార విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జీవితంలో ఆటంకాలు వచ్చినప్పుడు అధైర్య పడకుండా ముందుకు సాగాలని అన్నారు. గ్రామంలో నిజాయితీతో ప్రజలకు సేవలు అందిస్తే వ్యాపారం క్రమంగా పెరుగుతోందని అన్నారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు. సి.ఎస్.సి ద్వారా మొదటి విడత శిక్షణ పొందిన మహిళలు మాట్లాడుతూ సిఎస్సీ సెంటర్ ద్వారా గ్రామాల్లో విస్తృతంగా, సంతృప్తికరంగా సేవలు అందిస్తామని, దీంతో పాటు గ్రామాల్లో చిన్న వ్యాపారాలు ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించడంలో సహకరించాలని అన్నారు. అనంతరం సి.ఎస్.సి. దివస్ 16 సంవత్సరాల డిజిటల్ ఇన్ క్లూషన్ సందర్భంగా స్వయం సహాయక సంఘాల సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేసి, ఎస్.హెచ్.జి. మహిళలకు బయోమెట్రిక్ డివైస్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్.సి. ప్రాజెక్టు మేనేజర్ బి. హరికృష్ణ కుమార్, టాస్క్ రీజనల్ మేనేజర్ అశోక్ కుమార్ నాయక్, ఖమ్మం ప్రాజెక్ట్ మేనేజర్ లు షేక్ ఫయాజ్, సురేష్ కుమార్, ఈడీపీ ట్రైనర్ బాలూ ప్రవరక్య, డిజి పే ఆధార్ సర్వీస్ మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదేశించిన సీఎండీ బలరాం**

**- పాల్గొన్న డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు**

**కొత్తగూడెం, జూలై 16 – ప్రభాతవార్త:**
అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో సింగరేణి సీఎండీ బలరాం బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. హెడ్డాఫీస్ నుంచి డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు సింగరేణి భవన్, సింగరేణి ప్రధాన కార్యాలయం నుండి పాల్గొన్నారు. సింగరేణి అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ ల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారు పలు సూచనలు చేశారు. పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో కార్మికులకు సంబంధించిన సమస్యలను జాప్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని, త్వరితగతిన పూర్తి చేయాలని , విధులకు గైర్హాజరు అయ్యే కార్మికులు సక్రమం గా విధులకు హాజర య్యేలా కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు 11 ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో ఏరియాల వారీగా విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులకు తీసుకునే క్రమశిక్షణాచర్యలపై, కారుణ్య నియామకాల ద్వారా నియామకమైన మహిళా ఉద్యోగులకు నిర్ధిష్టమైన పనులను కేటాయించే విషయం పై, పదవీ విరమణ పొందే ఉద్యోగుల సిఎంపిఎఫ్, పెన్షన్ క్లెయిమ్, గ్రాట్యుటీ, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు, కారుణ్య నియామకాలు మరియు ఏరియాల వారీగా గల క్వార్టర్స్ వివరాల వంటి అంశాలపై సమీక్షించారు. అలాగే కార్మికుల సంక్షేమనికి సంబంధించి ఎటువంటి ఫైల్స్ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కార్మిక సంక్షేమం విషయం లో ఎటువంటి నిర్లక్షం వహించకూడదు అని చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో జిఎం (సి డి ఎన్) ఈ డి (కోల్ మూవ్మెంట్) ఎస్ డి ఎం. సుభాని, జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) ఆర్సి బెనెడిట్ట్ నికోలస్, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ సెల్ ఏజేఎం మురళీధర రావు, ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(పర్సనల్) లు కే.అజయ్ కుమార్, కేసా నారాయణ రావు, 11 ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులు సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.